సూర్య
నేటి దినపత్రిక
17వ వసంతంలోకి
అమరావతి
శుక్రవారం 15 డిసెంబర్ 2023
పేజీలు 16

# నగరంలో సెమి క్రిస్మస్

- వేడుకలలో ముఖ్య అతిథిగా హాజరుకానున్న సీఎం
- చర్చ్ ఫాదర్లు, మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు : జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

వివరాలు 2లో



# కరవుతో నష్టపోయాం..

## సాయం అందించండి...



### కేంద్ర బృందానికి రైతుల విజ్ఞప్తి

**ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు/గంపలగూడెం, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ :** వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కరవు ఏర్పడి.. పంటలను కోల్పోయామని.. ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని తిరువూరు, గంపలగూడెం మండలాల పరిధిలోని పలు గ్రామాల రైతులు అంతర మంత్రిత్వ శాఖల కేంద్ర బృందానికి (ఐఎంసీటీ) విజ్ఞప్తి చేశారు. గురువారం జిల్లాలోని తిరువూరు మండలం లక్ష్మీపురం, ఎర్రమాదుబీ గంపలగూడెం

మిగతా 2లో...



టీడీపీలో చేరనున్న

# ఉండవల్లి శ్రీదేవి

- 17న చంద్రబాబు సమక్షంలో చేరిక
- విజన్ ఉన్న నేతగా చంద్రబాబు గుర్తింపు
- వైసీపీలో దళితులపై చిన్నచూపు అంటున్న శ్రీదేవి
- ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి నాపై కుట్రలు

వివరాలు 2లో

పల్నాటి వీరుల ఉత్సవాల్లో..

# ఫ్లెక్సీల రగడ...



**కారంపూడి, మేజర్ న్యూస్ :** రాజకీయాలు భ్రష్టు పట్టిపోతున్నాయి. వ్యక్తిగత చరిష్మా పెంచుకోవడం కోసం దేవుళ్లను కూడా వాడుకుంటున్నారు. 900 ఏళ్ల నాటి చరిత్రకు సాక్షిభూతంగా నిలిచిన కారంపూడి వీరుల ఉత్సవాల్లో రాజకీయ నాయకుల వికృత చేష్టలు ప్రజలకు చీదర పుట్టిస్తున్నాయి. పల్నాటి చరిత్ర ప్రాసస్యాన్ని, ఔన్నత్యాన్ని భవిష్యత్ తరాలకు చాటి చెప్పే పల్నాటి ఉత్సవాలను రాజకీయమయం చేస్తున్నారు. 2024 సావిత్రి ఎన్నికలను పరిగణలోకి తీసుకొని రాజకీయ పార్టీలు తన ఆధిపత్యాన్ని చాటుకోవడానికి వీరుల ఉత్సవాలలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకున్నారు. పరిస్థితి ఎలా ఉంది అంటే.. వ్యక్తిగతంగా కొటేషన్లు ఏర్పాటు చేసి కవ్వింపులకు దిగుతున్నారు.

2



పోలింగ్ స్టేషన్లలో పర్యటించిన

# ఎలక్టరోల్ రోల్ అబ్జర్వర్

**విజయవాడ రూరల్, మేర్ న్యూస్ :** ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ సెక్రటరీ, జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి.శ్రీధర్ ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించి అందే ప్రతి క్లెయిమును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ సెక్రటరీ, జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి.శ్రీధర్ అన్నారు. జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్, జిల్లా పర్యటనలో భాగంగా గురువారం

మిగతా 2లో

క్లెయిమ్స్ అబ్జెక్షన్స్‌లను ఎప్పటికప్పుడు పరిష్కరించడం పట్ల సంతృప్తి

ప్రతి క్లెయిమును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించండి

ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. శ్రీధర్

# టీడీపీలో చేరనున్న ఉండవల్లి శ్రీదేవి



**17న చంద్రబాబు సమక్షంలో చేరిక**

**విజన్ ఉన్న నేతగా చంద్రబాబు గుర్తింపు**

**వైసీపీలో దళితులపై చిన్నచూపు అంటున్న శ్రీదేవి**

**ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి నాపై కుట్రలు**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** తాడికొండ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి ఈనెల 17న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. వైసీపీ ఎమ్మెల్యేగా ఉన్న శ్రీదేవి గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి ఓటు వేయడంతో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆమెను పార్టీని సస్పెండ్ చేశారు. అప్పటినుంచి శ్రీదేవి టీడీపీ నేతలకు దగ్గరగా ఉండటంతో పాటు మధ్యలో పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ని కలవడం, ఇటీవల బాపట్ల పర్యటనకు వచ్చిన చంద్రబాబును శ్రీదేవి కలిసి మాట్లాడటంతో ఆమెకు టీడీపీలో చేరేందుకు లైన్ క్లియర్ అయింది. వైసీపీలో దళితులకు అన్యాయం జరుగుతోందని ఆమె తరచూ ఆ పార్టీపై విమర్శలు చేస్తోంది. అంతేకాకుండా తాడికొండ ఎమ్మెల్యేగా గెలిచినప్పటినుంచి తనపై వైసీపీ నేతలే కుట్ర చేస్తున్నారని తరచు విమర్శిస్తూ ఆ పార్టీ నేతలపై గుర్రుగా ఉన్నారు. అమరావతి రాజధాని ప్రాంతానికి చెందిన ఉండవల్లి శ్రీదేవి టీడీపీలో చేరడం ఆ నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనకు ఎక్కడైనా టికెట్ ఇస్తారా? లేదా పార్టీ సేవలకు వినియోగించుకుని అధికారంలోకి వస్తే మంచి అవకాశం కల్పిస్తారా? అనే విషయాన్ని వేచి చూడాల్సిందే.....

చంద్రబాబు విజన్ నచ్చి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నానని తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి తెలిపారు నేడు చంద్రబాబు సమక్షంలోని తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు ఆమె వెల్లడించారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి వైసిపి నేతలు అధిష్టానం నాపై కుట్రపూరితంగా వ్యవహరించారు అని అన్నారు. తెలుగుదేశం పార్టీలో దళితులకు సముచిత స్థానం గౌరవం దక్కుతుందని అన్నారు. 8 నెలలుగా చంద్రబాబు అంటే ఏమిటో తెలుసుకున్నానని నాలుగేళ్ల వైసిపి పాలనలో దళితులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని తెలిపారు. దళితులకు గౌరవం దక్కాలంటే తెలుగుదేశం పార్టీలోనే దక్కుతుందని ఆ కోణంలోనే టిడిపిలో చేరుతున్నట్లు వెల్లడించారు నాపై ఎక్కడో ఎంపీగా గెలిచిన వ్యక్తిని తీసుకొచ్చి కృష్ణా నదిలో ఉన్న ఇసుకను దోచేయడానికి ఒక బ్రోకర్‌ను నియమించుకున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్దండరాయుని పాలెంలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని అప్పటి తుళ్లూరు సిఐ విజయకృష్ణకు ఆదేశాలు ఇవ్వగా.. ఇసుక బకాసురులపై కేసు నమోదు చేశారు. ఇది సహించలేకపోయిన ఎంపీ సురేష్ తన ఇసుక దందాకు అడ్డు వస్తున్నాడని అతన్ని బదిలీ చేయించాడు. ఆతర్వాత వచ్చిన సీఐ శరత్ బాబు కూడా తన ఇసుక దందాకు అడ్డు వస్తున్నాడని ఆయన్ని కూడా బదిలీ చేశారు ఇవన్నీ వాస్తవాలో కాదు ఆ అధికారులు అడిగినా చెబుతారు. రాజధానిలో చంద్రబాబుపై పక్కా పథకం ప్రకారం పార్టీ పెద్దల ఆదేశాలతో చెప్పులు వేయించారు. పోలీసులు వారిని అదుపులోకితీసుకుంటే పరామర్శకు నన్ను స్టేషన్ కి రమ్మన్నా కూడా వెళ్లలేదు. ఎందుకంటే అమరావతి సృష్టికర్త అయినచంద్రబాబుపై చెప్పులు వేసడం దుర్మార్గపు చర్య అని నాకు తెలుసు. అమరావతి ప్రాంతంలో ఎటువంటిఅభివృద్ధి కార్యక్రమాలు చేయొచ్చో ముఖ్యమంత్రి కార్యాలయానికి ఎన్ని లేఖలు అందజేశానో నాకు తెలుసు. అసలు 2019 ఎన్నికల సమయంలో కూడా నన్ను ఓడకొట్టడానికి అప్పటి ఎంపీ అభ్యర్థి కుట్రలు చేశారు అని ఆలోచించారు నేనులెగైనా గెలవాలని సంకల్పంతో 24 గంటలు ప్రజల్లోనే ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీఇచ్చాను. అందువల్ల ప్రజల నన్ను నమ్మి ఆదరించారు గెలిపించారు. అధికారంలోకి వచ్చాక రాజధాని రైతులు మాకార్యాలయానికి వచ్చి కలిశారు. వారి సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇస్తే వైసీపీ పార్టీలోని ముఖ్యనేతలు నీకేం పని అంటూ నన్ను బెదిరించారు. కొన్ని నెలలు ఆగాక అసలు రాజధాని లేకుండా చేశారు.స్థానిక ఎమ్మెల్యే అయిన నాకు కనీస సమాచారం కూడా లేదు. అమరావతి రైతులు వారికి ఉన్న బాధనువ్యక్తపరుస్తూ నిరసన తెలిపితే వారిపై కూడా దాడులు చేశారు. ఇలా పార్టీలో ఎమ్మెల్యేగా ఉంటూపాలనపరంగా, పార్టీ పరంగా ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాను. ఎమ్మెల్యేగా కొనసాగుతున్నసమయంలోనే వారి అక్రమాలు ఇసుక దందా నియోజకవర్గంలో యథేచ్ఛగా సాగించాలని నాపై ఇన్చార్జినినియమించారు. అదే సమయంలో క్రాస్ వోటింగ్ సాకుని చూపి నన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. పథకం ప్రకారం సొంత పార్టీ నేతలని నా కార్యాలయంపై ఇంటిపై దాడులు చేయించారు వైసిపి నేతలు దళితులపై గత నాలుగేళ్లుగా ఎంతో మంది పక్కన పెట్టుకున్నారని డాక్టర్ సుధాకర్ లాంటి నిజాయితీపరులైన ఉద్యోగులను పిచ్చివాళ్లుగా చిత్రీకరించి అన్యాయం చేశారని ఆమె ఆరోపించారు.నియోజకవర్గంలో తిరగనీకుండా రౌడీల మాదిరి బెదిరింపులకు దిగారు. అదే సమయంలో టిడిపి అధినేతచంద్రబాబు, యువనేత నారా లోకేష్ బహిరంగంగా తనకు రక్షణ కల్పిస్తామని హామీ ఇవ్వడంతో తిరిగిమళ్ళీ ఆంధ్రప్రదేశ్లోకి అడుగు పెట్టాను. స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా తిరుగుతున్న సమయంలో నాకుఎంతో గౌరవం కల్పించారు. టీడీపీ పార్టీలో దళితులకు ఎటువంటి స్థానం ఉందో నాకు వచ్చాకే అర్థమైంది.వైసీపీలో దళిత మహిళలైనా నన్ను అవమానకరంగా ఇబ్బందులకు గురి చేస్తే, టిడిపి మాత్రం నన్ను అక్కునచేర్చుకొని ధైర్యం ఇచ్చి, గౌరవించారు. అందుకని తెలుగుదేశం పార్టీలో చేరాలని నిర్ణయం తీసుకున్నాను.రాష్ట్రంలో వైసీపీకి 2024 ఎన్నికల్లో ప్రజలు శాశ్వతంగా సమాధి కట్టబోతున్నారు. ప్రజలందరూ ఎప్పుడో ఫిక్స్అయిపోయారు చంద్రబాబును ముఖ్యమంత్రి చేస్తేనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉంటారు చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబు నాయుడు నాయకత్వం ఈ రాష్ట్రానికి ఎంత అవసరమని ఎమ్మెల్యే ఉండవల్లి తెలిపారు.

### పోలింగ్ స్టేషన్లలో పర్యటించిన
## ఎలక్టరోల్ రోల్ అబ్జర్వర్

(మొదటిపేజీ తరువాయి)

విజయవాడ తూర్పు నియోజకవర్గం పరిధిలోని పడమట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని బిషప్ హజరయ్య గర్ల్స్ హైస్కూల్, గన్నవరం నియోజకవర్గ పరిధిలోని విజయవాడ రూరల్ ప్రసాదంపాడు పోలింగ్ కేంద్రాల పరిధిలో అందిన క్లెయిమ్స్ అబ్జెక్షన్స్ ల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫామ్ 6,7,8 దరఖాస్తులను క్రాస్ చెక్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. శ్రీధర్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ – 2024 లో భాగంగా క్లెయిమ్స్ అబ్జెక్షన్స్ లను ఎన్నికల నియమ నిబంధనల మేరకు పరిష్కరించడం పై బూత్ లెవెల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. తప్పు లు లేని ఆరోగ్యకర ఓటర్ జాబితా తయారీలో బిఎల్వోలే కీలకపాత్ర పోషిస్తారన్నారు. ఫారం–6 క్లెయిమ్స్ పరిశీలనలో 25 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న ఓటర్ల కు సంబంధించి చిరునామా,పుట్టిన రుజువును సేకరించాలన్నారు.. ఫారం –7 క్లెయిమ్స్ కు సంబంధించి ఓటు తొలగింపుకు మరణ ధ్రువీకరణ పత్రంగాని, లేకుంటే పంచనామాతో పాటు కుటుంబ సభ్యుల సంతకాన్ని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల తరువాత నమోదైన ఓటర్ల వివరాలను, జంక్ కారెక్టర్స్ తదితర అంశాల ను పరిశీలించారు. పోలింగ్ స్టేషన్ల పరిశీలనలో రోల్ అబ్జర్వర్ వెంట నగరపాలక మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, డిఆర్ఓ కే నాగేశ్వరరావు, సంబంధిత నియోజకవర్గ ఏఈఆర్వో లు, బిఎల్ఓలు ఉన్నారు.

### పల్నాటి వీరుల ఉత్సవాల్లో ఫ్లెక్సీల రగడ...

(మొదటిపేజీ తరువాయి)

ఇందులో భాగంగా ఒక రాజకీయ పార్టీ "ఎవర్రా మమ్మల్ని ఆపేది అంటూ ".. ఫ్లెక్సీ ఫ్లెక్సీ ని ఏర్పాటు చేశారు. దీనికి ప్రతిగా ప్రత్యర్థి పార్టీ "మేమేరా మిమ్మల్ని ఆపేది".. అంటూ మరో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఇంకొకరు " మీ తాతలు దిగి రావాలి అంటూ.. " మరో ఫ్లెక్సీ ఏర్పాటు చేయడంతో అన్ని పార్టీల నేతలమధ్య. ఘర్షణ పూరిత వాతావరణం నెలకొంది. వ్యవహారం ముదురుతుందని భావించిన పోలీసులు ఫ్లెక్సీల దగ్గరగా ఏర్పాటు పక్షుల దగ్గరికి చేరుకున్నారు. పరిస్థితిని గమనించిన పంచాయతీ కార్యదర్శి కసిన్నా నాయక్ అన్ని ఫ్లెక్సీలను తీసివేశారు. రాను రాను కారంపూడి పట్టణంలో రాజకీయ పార్టీల మధ్య ఆధిపత్య పోరు నెలకొంటుంది. పల్నాటి వీరుల పలనాటి వీరుల విగ్రహాలను ఆవిష్కరిస్తూ.. వారి శౌర్య ప్రతాపాలను భావితరాలకు అందించాలన్న లక్ష్యంతో నాయకులు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సింది పోయి… ఆధిపత్యం ఆధిపత్యమే ఆలంబనగా చేసుకొని పల్నాటి ఉత్సవాలను మసకబారే విధంగా చేయటం మంచిది కాదని ప్రజలు భావిస్తున్నారు. ఎన్నికలు మరో ఐదు మాసాల్లో నేపథ్యంలో పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టకపోతే అనేక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

### కరవుతో నష్టపోయాం.. సాయం అందించండి...

(మొదటిపేజీ తరువాయి)

మండలం, గుల్లపూడి గ్రామంలో వ్యవసాయం, రైతు సంక్షేమ డిపార్ట్మెంట్ జాయింట్ సెక్రటరీ పంకజ్ యాదవ్ నేతృత్వంలో డైరెక్టరేట్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ డెవలప్‌మెంట్ (హైదరాబాద్) డైరెక్టర్ డా. కె.పొన్నుస్వామి, ఎక్స్‌పెండిచర్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ మహేష్ కుమార్, సంసద్ ఆదర్శ గ్రామీణ యోజన అండర్ సెక్రటరీ కైలాశ్ శంక్లా సభ్యుల బృందం పర్యటించింది. కేంద్ర బృందం సభ్యులు టీమ్ లుగా విడిపోయి గ్రామాలను, పంట పొలాలను సందర్శించారు. వరి, పత్తి తదితర పంటలకు సంబంధించి జరిగిన నష్టం వివరాలతో కూడిన ఫోటో ప్రదర్శనను వ్యవసాయ అధికారులు లక్ష్మీపురం గ్రామంలో ఏర్పాటు చేయగా కేంద్ర బృందం సభ్యులు పరిశీలించారు. అనం తరం సమీపంలోని పత్తి చేనుకు వెళ్లి పంటను పరిశీలించారు. రైతు టి.మోషయ్యతో మాట్లాడి పంటకు జరిగిన నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఖరీఫ్ లో ఎకరం విస్తీర్ణంలో పత్తివేశానని.. వర్షాలు పడకపోవడం వల్ల సాగు నీరు అందక ఒక్క రూపాయి కూడా చేతికి రాలేదని.. తగిన సహాయం అం దించాలని రైతు మోషయ్య విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ పథకం కింద 25 మంది కూలీలు ఒక్క రోజులో మోషయ్య పొలంలో ఏర్పాటు చేసిన కుంటను (ఫార్మ్ పాండ్) కేంద్ర బృందం సభ్యులు పరిశీలించారు. అనంతరం గ్రామానికి చెందిన ఎం.వెంకటరమణ, ఎస్.రవీంద్ర, నగేష్ తదితర రైతులు, కౌలు రైతులు తమ వరి పంటకు జరిగిన నష్టాన్ని కేంద్ర బృందానికి వివరించారు. ఎకరాకు 30 వేల వరకు పెట్టుబడి పెట్టామని.. పూర్తిగా నష్టం వాటిల్లిందని వివరించారు. కొంత పంట పొట్ట దశకు వచ్చిన సమయానికి ఎండిపోగా మరికొంత పంట చేతికి వచ్చే సమయానికి నాశనమైందని పేర్కొన్నారు. వరితో పాటు పత్తి, మిరప, కూరగాయల పంటలను కూడా నష్టపోయామని 15 ఎక రాల విస్తీర్ణంలో వివిధ రకాల పంటలను వేసిన రైతు వెంకటరమణ వివరిం చారు. కరువు నేపథ్యంలో ఏర్పడిన పంట నష్టానికి తగిన ఆర్థిక సహాయం అందించేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వానికి నివేదికలను సమర్పించనున్నట్లు కేంద్ర బృందం సారథి పంకజ్ యాదవ్ వెల్లడించారు. రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా కల్పించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 50 అదనపు పని దినాలను కూడా కల్పించనున్నట్లు వెల్లడించారు. రైతులు కిసాన్ క్రెడిట్ కార్డులు పొందేందుకు కూడా దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు, గ్రామ వ్యవసాయ సహాయకుల వ్యవస్థల గురించి జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంటల బీమా, పెట్టుబడి రాయితీ తదితరాలపైనా చర్చించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డి.దామోదర్ రెడ్డి కరువు కా రణంగా రైతులకు వాటిలిన నష్టం వివరాలను కేంద్ర బృందానికి వివరించారు. ఈ రెండు మండలాలతో పాటు జిల్లా నుంచి పంపించిన ప్రతిపాదనల మేరకు వివిధ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఒకవైపు సాగునీరు సరిగా లేక రైతులు నష్టపోతుంటే మరోవైపు కోతులు బెడద కూడా చాలా ఎక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తిరువూరు ఆర్డీవో కే. మాధవి, ఎంపీటీసీ మామిడి కోటేశ్వరి, లక్ష్మీపురం సర్పంచ్ వై. శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, వ్యవసాయం, ఉద్యాన తదితర శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### నగరంలో సెమి క్రిస్మస్

**వేడుకలలో ముఖ్య అతిథిగా హాజరుకానున్న సీఎం**

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలో నిర్వహించనున్న సెమి క్రిస్మస్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని జిల్లాకు చెందిన చర్చ్ ఫాదర్లు, మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగనున్న సెమి క్రిస్మస్ వేడుకల నిర్వహణపై గురువారం జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు నగరంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో మైనార్టీస్ కమిషన్, ఏపి క్రిస్టియన్ (మైనార్టీస్) ఫైనాన్స్ కార్పొరేషన్, ఆర్సియం, సిఎస్ఐ, బాప్టిస్ట్, బిషప్ లూథరన్, సాల్వేషన్ ఆర్మీ, ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ తదితర సంస్థల మత పెద్దలు,చర్చ్ ఫాదర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెమి క్రిస్మస్ వేడుకలకు సీఎం వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారన్నారు. ఎన్టీఆర్ జిల్లాతో పాటు రాష్ట్రములోని అన్ని జిల్లాలకు చెందిన క్రైస్తవ మత పెద్దలు, వివిధ చర్చిలకు చెందిన ఫాదర్లు, క్రైస్తవ సంఘాల నాయకులు వేడుకలలో భాగస్వామ్యులై వేడుకలను విజయవంతం చేయాలన్నారు. వేడుకలకు హాజరయ్యే సుమారు 2,500 మంది చర్చి ఫాదర్లు, 4 వేల నుండి 5 వేల మంది క్రైస్తవ సోదర సోదరీమణులకు తగిన ఏర్పాట్లు చేసున్నామన్నారు. నియోజక వర్గాల వారీగా చర్చి ఫాదర్లు, క్రైస్తవులు వేడుకలకు మత పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఆర్సియం, సిఎస్ఐ, బాప్టిస్ట్, బిషప్ లూథరన్, మెయిన్లైన్ చర్చిఫాదర్స్, ఇండిపెండెంట్ చర్చి ఫాదర్స్, క్రైస్తవ విశ్వాసులతో వైభవంగా నిర్వహించనున్న సెమి క్రిస్మస్ లో సీఎం పాల్గొని సామూహిక కాండిల్ లైటింగ్ నిర్వహించి క్రిస్మస్ కేక్ ను కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారన్నారు. ఈ నెల 17తేదీన ఆదివారం నిర్వహించుకునే ఆరాధన కార్యక్రమంలో వేడుకలకు సంబంధించిన సమాచారాన్ని ప్రతి ఒక్కరికి తెలియ జేసి పెద్ద ఎత్తున క్రైస్తవ సోదరి సోదరీమణులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాధ్యమైనంతమేరకు చర్చి ఫాదర్లు, మత పెద్దలు డ్రెస్ కోడ్‌ను పాటించి వేడుకలకు హాజరు కావాలని కలెక్టర్ సూచిం చారు. వేడుకల ప్రాంగణంలో క్రిస్మస్ ట్రీస్లు, స్టార్స్‌తో అందంగా ఆకర్ష నీయంగా అలంకరించాలన్నారు. సీఎంతో పాటు సెమి క్రిస్మస్ కార్యక్రమంలో పాల్గొనే రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, ప్రొటోకాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే క్రిస్టియన్ మత పెద్దలకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అన్నారు. సమన్వయ సమావేశంలో స్థానిక శాసన సభ్యులు మల్లాది విష్ణు వర్ధన్, శాసన మండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి, నగర మేయర్లు రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ అవుతూ శైలజ రెడ్డి, బెల్లం దుర్గ, తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ దేవినేని అవినాష్, ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ పి. గౌతమ్ రెడ్డి ఉన్నారు.

# దేశాభివృద్ధి ప్రదాతలు మావెనుకబడిన తరగతులు

## జిల్లా కాంగ్రెస్ బీసీ విభాగం అధ్యక్షుడు పూర్ణచంద్రరావు



చిలకలూరిపేట, మేజర్ న్యూస్: సనాతన భారతీయ కళలను చేతి వృత్తులుగా మార్చుకొని దేశాభివృద్ధి కోసం పాటుపడుతున్న వారే మా వెనుకబడిన తరగతుల వారని జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు పూర్ణచంద్రరావు అన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలోని పట్టణం తోపాటు మూడు మండలాలలో కాంగ్రెస్ బీసీ విభాగాలను ఏర్పాటు చేయాలని సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ప్రసన్న అధ్యక్షత వహించారు. కార్యక్రమ ప్రారంభంలో బీసీల ఆరాధ్య దైవం మహాత్మ జ్యోతిరావుపూలే చిత్ర పటానికి నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పూర్ణచంద్రరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆది నుండి అభివృద్ధి చెందుతున్న కులాలకు అండగా నిలబడడమే కాక వారి రాజకీయ ఔన్నత్యానికి ప్రాధా న్యతను ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే మొట్టమొదట చిలకలూరిపేట నియోజకవర్గం లోని కాంగ్రెస్ బీసీ విభాగం సమావేశం జరిగిందని త్వరలోనే చిలకలూరిపేటలో కాంగ్రెస్ బీసీ విభాగ కమిటీలను నియామకం పూర్తి చేసి రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నియోజకవర్గం ఇంచార్జ్ ఎమ్. రాధాకృష్ణ, రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి బీసీ నాయకులు ఉప్పుటూరి అనిల్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చేరెడ్డి శ్రీరామ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ బాజీ నియోజకవర్గ మైనారిటీ సెల్ కన్వీనర్ షేక్ నస్రుద్దీన్, బి.సి నాయకులు తాళ్ళూరి నాగేశ్వరరావు, కోవూరు రాజా, ఉన్నవ ఏసుబాబు,జి. పవన్, ఉప్పాల బాబు, కుమ్మర శ్రీహరి, మర్రి భాస్కం రావు కారుచోల స్వప్న కుమార్,చిలకా నాగరాజు జొన్నల రాజశేఖర్ రెడ్డి, షేక్ సుభాని షేక్ ఖాజాబుడే పట్టణ ఎన్. ఎస్. యు. ఐ అధ్యక్షుడు షేక్ బాషా, అప్పాపురం చంద్రయ్య, ఎన్ ఏసుదాసు, షేక్ అలీ,షేక్ దాదాసాహెబ్, షేక్ ఉమర్అలీ, ఎన్ జాకబ్‌పాల్. రాష్ట్రస్థాయి రంగస్థలం కళాకారుడు ఆర్ వి సుబ్బారావు షేక్ లాలు సాహెబ్ పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌తో మల్లెల రాజేష్ నాయుడు భేటి

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: వైసిపి నియోజకవర్గ ఇన్ ఛార్జిగా నూతనంగా నియమతులైన మల్లెల రాజేష్ నాయుడు గురువారం కృష్ణ -ఎన్టీఆర్ - గుంటూరు జిల్లాల పార్టీ రీజనల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ నివాసంలో భేటి అయ్యారు. తన నియామకానికి సహకరించిన మర్రి రాజశేఖర్ కి రాజేష్‌నాయుడు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారిద్దరూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం ఎన్నికల వ్యూహాలు, తదితర అంశాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, బొంతా రమణయ్య, నాదెండ్ల మడల జేసిఎస్ కన్వీనర్ అల్లడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పోరాటానికి మద్దతు తెలిపిన యరపతినేని



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: అంగన్వాడి వర్కర్ల పోరాటానికి టీడీపీ మద్దతు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడి వర్కర్ల ఆధ్వర్యంలో జరుగుతున్న నీరసమ దీక్ష శిబిరాన్ని మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు న్యాయమైన డిమాండ్లను తీర్చటంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. అంగన్వాడీ వర్కర్ల పోరాటానికి తెలుగుదేశం పార్టీ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. అంగన్వాడీ సమస్యలను రాబోయే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో పరిష్కరించే అందుకు తాను కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ప్రధాన డిమాండ్లైన ముఖ ఆధార హాజరు తొల గింపు, బీమా సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. ముందుగా అంగన్వాడీ కార్యకర్తల దీక్షా శిబిరం వద్దకు వచ్చిన యరపతినేనికి అంగన్వాడి కార్యకర్తలు సిఐటియు నాయకులు చప్పట్లు కొడుతూ సాధర స్వాగతం పలికారు.

## బుల్లియ్య పార్ధీవదేహానికి మర్రి నివాళి

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్:పట్టణములోని యన్టీఆర్ కాలనీకి చెందిన మూకిరి బుల్లియ్య గురువారం ఉదయం స్వర్గస్తులైనారు. ఈవిషయం తెలుసుకొన్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ వారి నివాసానికి వెళ్ళి పార్ధీవదేహానికి నివాళులు అర్పిం చారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, తన సంతాపం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వారివెంట పార్టీ నాయకులు ఎమ్.వి.రత్నారెడ్డి, దేవరకొండ నాగేశ్వరరావు, గ్రంది ఆంజనేయులు, దుర్గా నాయక్, అన్నప్పశెట్టి తదితరులున్నారు.

## అన్నార్తులకు అండగా ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: ఆకలితో అలమటించే అభాగ్యులకు, బిడ్డల ఆదరణకు నోచని వృద్ధులకు, పూట గడవని అనాథలకు ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్ అండగా నిలుస్తోందని ఆపార్టీ నాయకులు తెలిపారు. అన్న క్యాంటీన్ వద్ద నిత్యం వందలాది మంది పేదలు ఆకలి తీర్చుకుంటున్నారన్నారు. గురువారం కల్యాణి సెంటర్‌లో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ వద్ద 610 మందికి భోజన సదుపాయం కల్పించినట్టు, అన్న క్యాంటీన్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నట్టు వారు వివరించారు.

# అంగన్ వాడిలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: అంగన్వాడీ లందరికీ సంక్షేమ పథకాలు తప్పనిసరిగా అమలు చేయాలని లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారా న్ని సరఫరా చేయాలని కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణ అన్నారు. స్థానిక ఎన్.ఆర్.టి. సెంటర్ నందు మూడో రోజు అంగన్వాడీల నిరవధికసమ్మెకు మద్దతుగా జరుగుతున్న నిరశన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఆంజనేయ నాయక్ మాట్లాడుతూ ఈ అంగన్వాడీ వర్కర్లు యొక్క యూనియన్ షుమారుగా 1975 వ సంవత్సరంలో ప్రారంభమైదన్నారు. అప్పట్లోనే ఈ అంగన్వాడీ వర్కర్లకు 2500 వందల రూపాయలు ఇచ్చేవారని సిఐటియు ప్రభుత్వాలతో అనేక పోరాటాలు చేస్తే ప్రస్తుతం 10,500 వరకు వచ్చారన్నారు. ఈపోరాటాల ఫలితముగానే వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యడ్లపాడు మండల నాయకులు తోకల కోటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కే రోశయ్య, విద్యుత్ శాఖ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జయ రాజశేఖర్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం విల్సన్, సిఐటియు చిలకలూరిపేట మండల కార్యదర్శి పేరు బోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని మద్దతు పలికిన ఈ కార్యక్రమంలో అంగన్వాడి సెక్టార్ అధ్యక్ష కార్యదర్శులు జి సావిత్రి కె రమాదేవి,సెక్టార్ లీడర్లు, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పులిచింతల నిర్వాసిత ప్రాంత ప్రజలు పాలాభిషేకం నిర్వహించారు. పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం అయ్యప్పనగర్ మాజీ సర్పంచ్ గొట్టిముక్కల శివారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపడాన్ని ఏర్పాటు చేసి పాలాభిషేకం నిర్వహించారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వై వెంకటేశ్వర్లు, బి తిరుపతి రెడ్డి, తోట లక్ష్మయ్య, ఉంగరాలు ఏడుకొండలు, తోట ఎల్లమంద, నరసింహారావు, కాశయ్య ,శ్రీనివాసరావు, సైదా రెడ్డి, రఫీ, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

దాచేపల్లి మేజర్‌న్యూస్: దాచేపల్లి మండలం గామలపాడు గ్రామంలో సంకురాత్రి వెంకట కోటయ్య తండ్రి జానయ్య వయస్సు(42) అను రైతు గత నాలుగైదు సంవత్సరాలుగా కౌలుకు తీసుకొని పొలంసాగు చేస్తున్నాడు. పంటలు సరిగా లేక ఒక సంవత్సరం వర్షాలు ఎక్కువ అయ్యి రెండవ సంవత్సరం నీళ్లు సరిగా రాక అతివృష్టి అనావృష్టి వల్ల పంటలు సరిగా పండక మనస్థాపంతో పొలంలో పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆయనకు ముగ్గురు ఆడ పిల్లలు ఈ సంవత్సరం ఏడు ఎకరాలు పొలమును కౌలుకి తీసుకొని సాగు చేస్తున్నారు.ఈ సంవత్సరం కూడా పంట నష్టం కారణంగా అదే పొలం నందు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## 3వ రోజు అంగన్వాడీల సమ్మె

మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 3వ రోజు కొనసాగింది. గురువారం తహశీల్దార్ కార్యాలయం వద్ద గురజాల ఆర్డిఓ రమణాకాంత్‌రెడ్డి కలిసి తమ డిమాండ్లను ప్రభుత్వానికి పంపి పరిష్కారానికి సహకారాన్ని అందించవలసిందిగా వినతిపత్రాన్ని అందజేశారు. అంగన్ వాడీలు చేపట్టిన సమ్మెకు తెలుగుదేశం పార్టీ మాచర్ల మండల అధ్యక్షుడు నేరేటి వీరస్వామి, మహిళా నాయకురాలు క్రిష్ణవేణి, బట్టు తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## నాయకులను కార్యకర్తలను వాడుకుని వదిలేసే నైజం తెలుగుదేశం పార్టీది

### ప్రతిపాటి పుల్లారావుది:మల్లెల రాజేష్

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: అవినీతి, దోపిడీ గురించి పుల్లారావు మాట్లాడటం విడ్డూరంగా ఉన్నదని చిలకలూరిపేట నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మల్లెల రాజేష్ నాయుడు అన్నారు. పట్టణంలోని ఎన్ఆర్‌టి సెంటర్లో ఉన్న వైఎస్సార్‌సీపీ కార్యాయంలో గురువారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ప్రత్తిపాటి పుల్లారావు పై మల్లెల రాజేష్ నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రత్తిపాటి పుల్లారావు కేవలం పదవి వ్యామోహంతోనే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, మంత్రి విడదల రజినీ, ఆమె కుటుంబంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాడని మండ్డిపడ్డారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ సీపీ నియోజకవర్గ కన్వీనర్ విడుదల వేణు గోపీనాద్, మునిసిపల్ చైర్మన్ షేక్ రఫానీ, వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, చిలకలూరిపేట జడ్పీటీసీ సభ్యురాలు కోడె సుధారాణి, యడ్లపాడు జడ్పిటిసి సభ్యులు ముక్తా వాసు, సింగారెడ్డి కోటిరెడ్డి, చిలకలూరిపేట మండల వైఎస్సార్సీపి అధ్యక్షులు గుత్తా వేములయ్య, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, జే సి ఎస్ నాదెండ్ల మండల కన్వీనర్ అల్లడి రవికుమార్ , 15వ ఆర్థిక సంఘం సభ్యులు కోటా నాయక్, మునిసిపల్ మాజీ ప్రతిపక్ష నాయకులు నాయుడు వాసు, గుంజి వీరాంజనేయులు, వివిధ హోదాలలోని పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## హౌంగుండం ధ్వంసంపై మున్సిపల్ కమిషనర్‌కు వినతి

పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్ : హంగుండం ధ్వంసం ఘటనపై ముస్లింలు మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. గురువారం ఉదయం పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్ను ముస్లింలు కలిశారు. ఈ సందర్భంగా పేర్ల సావడి వద్ద గల హౌం గుండం ధ్వంసం చేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలంటూ వారు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందల సంవత్సరాల నుండి పట్టణంలోని పీర్ల చావిడి వద్ద హౌంగుండాన్ని ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. అయితే కొందరు హౌంగుండాన్ని ధ్వంసం చేయటాన్ని ఖండిస్తున్నామన్నారు. పీర్ల సావిడి స్థలాన్ని, హౌంగుండాన్ని కబ్జా చేసేందుకు పాల్పడ్డారని వారు ఆరోపించారు. కబ్జాదారుల నుండి పీర్ల చావిడి, హౌంగుండం ప్రాంతాన్ని రక్షించాలని, ముస్లింల ఆత్మగౌరవాన్ని కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ముస్లింలు పాల్గొన్నారు.

## 19, 21వ వార్డులలో జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలోని 19, 21వ వార్డు సచివాలయం పరిధిలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలో ప్రజలకు వివరించారు. వారికి జరిగిన సంక్షేమాన్ని వివరించారు. కౌన్సిలర్లు వాలంటీర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


**CHANGE OF NAME**

I, KADARI GANESH S/o KADARI ANJANEYULU R/of D.No.1-35-93, New Vinayaka Temple, Maruthi Nagar, Guntur, Andhra Pradesh, India, do hereby declare that in my Passport No: N2282149, Date of Issue: 12-08-2015, and Date of Expiry 11-08-2025, and place of Issue is VISAKHAPATNAM, my Wife name was wrongly mentioned as GOWRI KADARI instead of SUNAYALA GOWRI. In my Wife Aadhaar Card with No: 2444 5169 1306 and my Wife Passport with No: Y6812182 and Pan Card with No: ELNPS6052L my Wife name was mentioned as SUNAYALA GOWRI.

## తెలుగు రాష్ట్రాల స్థాయి ఏకాపాత్రాభినయ పోటీలు

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: ది ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు కళా స్రవంతి చిలకలూరిపేట వారి ఆధ్వర్యంలో, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా 1.1.2024 సోమవారం ఉదయం 10 గంటలకు ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో పౌరాణిక, సాంఘీక, జానపద ఏకాపాత్రాభినయ పోటీలు, స్థానిక కే.బి రోడ్డులోని జంపని భాస్కర్ సినీ కల్యాణ మంటపంలో నిర్వహిస్తున్నట్టు రెడ్ క్రాస్ కార్యదర్శి మరియు కళా స్రవంతి వ్యవస్థాపక అద్యక్షులు జంపని భాస్కరావు తెలిపారు. పోటీలో పాల్గొన్న విజేతలకు ప్రధమ 6000/-, ద్వీతియ 5,000/-, తృతీయ 4 ,000/-, చతుర్ద 3,000 /- రూపాయల నగదు మేమేంటోలుబీ మరియు 3 కాంసోలేషన్ బహుమతులు, 3 ప్రోత్సహక బహుమతులకు నగదు మెమోంటోలు, మరో ఐదుగురికి ప్రత్యేక బహుమతులుగా మేమేంటోలు ఇవ్వనున్నట్టు వారు తెలిపారు. పోటీలో పాల్గొనే కళాకారులు రూ.250 ప్రవేశ రుసుము చెల్లించాలన్నారు. పోటీలో పాల్గొన గోరు ఔత్సహిక కళాకారులు ఏ.వి శివయ్య (9493775555), జంపని భాస్కరావు (9848144780) నసంబర్లో సంప్రదించాలన్నారు.

## సమ్మె నోటీసు ఇచ్చిన దాచేపల్లి మున్సిపల్ కార్మికులు



దాచేపల్లి,మేజర్ న్యూస్: మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం నెరవేర్చకపోతే డిసెంబర్ 21 నుండి మున్సిపల్ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగుతామని గురువారం దాచేపల్లి మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీసు ఇచ్చారు. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వమన్న గాని కాంట్రాక్ట్ పేరుతో ప్రభుత్వాలు కార్మికులను దోపిడీ చేస్తున్నాయన్నారు.ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్ పే స్కేల్ అమలు చేయడం లేదని అన్నారు. కార్మికులకు ప్రతి సంవత్సరం ఇవ్వాల్సిన నూనెలు, చెప్పులు, బట్టలు సరిగా అందడం లేదని అన్నారు. ఇప్పటికే పలుమర్లు అధికారులకు తమ డిమాండ్లను చెప్పడం జరిగిందని అయినా గాని ప్రభుత్వం నుండి ఎటువంటి చలనం లేదని కనుక సమ్మె కు దిగాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల యూనియన్ సెక్రటరీ సామ్యూల్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# పల్లెల సమగ్రమాభివృద్ధికి కృషి

**ఇనిమెట్లలో సామాజిక భవనానికి భూమి పూజ చేసిన మంత్రి అంబటి**



రాజుపాలెం మేజర్ న్యూస్:ఇనిమెట్ల వైయస్సార్సీపీకి బలమైన గ్రామమని, గత ఎన్నికల్లో అత్యధిక మెజార్టీని అందించారని మీ గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని వనరులు అందిస్తామని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. గురువారం గ్రామములో రూ 15 లక్షల ఎంపీ నిధులతో నిర్మించనున్న సామాజిక భవన భూమి పూజా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మర్రి సుబ్బారెడ్డి అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ ఎస్సీ కాలనీవాసులకు అవసరమైన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని, త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసి ఎన్నికలలోపే ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులకు, నాయకులకు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల సంక్షేమే లక్ష్యంగా పనిచేస్తున్నారని వివరించారు. కరోనా కష్టకాలంలోనూ సంక్షేమాన్ని కొనసాగించారని గుర్తు చేశారు. పేదవర్గాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడేందుకు సంక్షేమ పథకాలు ఎంతగానో దోహద పడుతున్నాయన్నారు. విద్యా,వైద్య వ్యవసాయ రంగాలలో ప్రభుత్వం తీసుకొచ్చిన పారదర్శకమైన పాలన, సంస్కరణలు అన్ని వర్గాలకు ఉపయోగ పడుతున్నాయని వివరించారు. సర్పంచి, ఎంపీటీసీ, జడ్పిటిసి సభ్యులు, మండల నాయకులు, ప్రజా ప్రతి నిధులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నమదాసు విగ్రహ ఆవిష్కరణ

**కారంపూడి ఎంపీపికి అవమానం**

**శిల ఫలకంలో ఎంపీపి పేరు మర్చిపోయిన విగ్రహ కమిటీ సభ్యులు**



కారంపూడి, మేజర్‌న్యూస్: స్థానిక బస్ స్టాండ్ సెంటర్‌లోని కన్నమదాసు మేడ వద్ద కన్నమదాసు సేవ సంఘం ఆధ్వర్యంలో కన్నమదాసు విగ్రహాన్ని ఏర్పాటు చేసి పల్నాటి ఉత్సవాల సందర్భంగా మూడవ రోజు అయినా మందపోరు రోజు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమన్ని ఎమ్మెల్యే చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలఫలకం పై ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి, పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి, ఎంపీ లావు. శ్రీకృష్ణదేవరాయలు, జడ్పీటీసీ షఫీ, సర్పంచ్ రామావత్. ప్రమీలబాయి తేజానాయక్, వైస్ ఎంపిపి బొమ్మిన. సావిత్రి అల్లయ్య పేర్లను శిలఫలకంలో కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు ఎంపిపిగా మేకల. శారదశ్రీనివాసరెడ్డి పేరును విగ్రహ కమిటీ సభ్యులు పొందుపరచకుండా ఒక విధంగా అవమానించారాని గ్రామంలో ప్రచారం జరుగుతుంది. ఉపఎంపీపి, జడ్పీటీసీ, సర్పంచ్ పేర్లు వేసిన కమిటీ సభ్యులకు ఎంపిపి పేరు కనపడలేదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటీవల కారంపూడిలో వైసీపీ నాయకుల మధ్య వర్గపోరు కూడా మొదలైంది అని గ్రామంలో ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలోనే కొందరు కావాలని శిలఫలకం పై ఎంపిపి పేరు వేయకుండా చేసారని ఎంపిపి వర్గీయులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఏది ఏమైనా కారంపూడి వైసీపీలో ఎమ్మెల్యే శాస్త్రచికిత్స చేయకపోతే రానున్న కాలంలో వర్గపోరుతో పార్టీ మనుగడ కోల్పోయే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అంతేకాకుండా ప్రతి ఏడాది పల్నాటి ఉత్సవాలలో ఎంతో ఉత్సాహన్ని చూపే వైసీపీ నాయకులు ఈసారి పల్నాటి ఉత్సవాలలో నిశబ్దన్ని ప్రదర్శిస్తున్నారు. వైసీపీ నాయకుల హడావిడి ఉత్సవాలలో కనబడుటలేదని ఒక వైపు చర్చించుకుంటుంటే మరో వైపు వైసీపీ నాయకులు మాత్రం మనకెందుకులే అన్నట్లుగా వ్యవహారిస్తూ ఉత్సవ కార్యక్రమలకు దూరంగా ఉంటున్నారన్న విషయం అక్షరసత్యంగా చెప్పవచ్చు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: మాచర్ల పట్టణంలోని 18వ వార్డు చర్చి బజారు నందు మాచర్ల శాసన సభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సొంత నిధులు రూ.60లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ పనులను ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల శాసన సభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులు ఎంతో పవిత్రంగా ప్రార్థించే డిసెంబర్ 25న క్రిస్టమస్ లోపు కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు తదితర ఎస్సీ నాయకులు ఉన్నారు.

## పార్లమెంట్లో దాడి ఘటనపై ప్రధాని మోడీ, హెూం మంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలి



దాచేపల్లి, మేజర్‌న్యూస్: భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంటును ఆధునిక దేవాలయంగా పిలుస్తారు. ముష్కరులు దాడి చేయడాన్ని కేంద్ర ప్రభుత్వ వైఫల్యంగా భావించి నైతిక బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తమ పదవులకు రాజీనామా చేయాలని రాష్ట్ర మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి డిమాండ్ చేశారు. భారతదేశ ప్రజాస్వామ్యంలో భారతీయులందరూ తలదించుకునే విధంగా భారతీయ జనతా పార్టీ తీరుఉందన్నారు. బిజెపి వికృత చేష్టలు ఆపాలన్నారు. గతంలో పార్లమెంటుపై దాడి చేసి నేటికీ 22 ఏళ్ళు నేటి దాడి యాదృచ్ఛిక మా లేక కావాలనే అదే తేదీన చేశారా..అనే అనుమానం కలుగు తుందన్నారు. 2001 డిసెంబర్ 13వ తేదీన పార్ల మెంటుపై జరిగిన ఘటన అప్పట్లో సంచలనం సృష్టిం చింది ఆ దాడిలో 9మంది మృతి చెందగా 18మంది గాయపడ్డారన్నారు. బుధవారం కూడా పార్లమెంట్లో దుండగులు గ్యాస్‌తో కూడిన ఒక డబ్బాలను విసిరి అలజడి చేశారని ఈ ఘటనతో పార్ల మెంటుతోపాటు దేశమంతా ఆశ్చర్యానికి గురైందన్నారు. 22 వేల క్రితం కూడా డిసెంబరు 13వ తేదీనే ఉగ్రవాదులు దాడి చేశారు మళ్లీ అదే తేదీన దుండ గులు పార్లమెంటు పై దాడి చేశారు. భారతదేశం లోని భారత ప్రజల ప్రజా సమస్యలు చర్చించే చోటే దాడి చేయడం భారతీయజనతాపార్టీ వ్యూహంలో భాగమే అని అనుమానం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందే ప్రణాళిక బద్ధంగా జరిగిందని అది రాహుల్ గాంధీ పార్లమెంటులో ఉన్న ప్పుడే భారతీయ జనతా పార్టీ ఎంపీ రికమండేషన్ ద్వారా వచ్చినటువంటి అసాంఘిక శక్తులు పార్లమెంట్లో టియర్ గ్యాస్ ప్రయోగించడంపై పలు అనుమానాలు కలుగు తున్నాయన్నారు. వెంటనే హెూంమంత్రి అమీషా నరేంద్ర మోడీ జాతికి క్షమాపణ చెప్పాలన్నారు.రాహుల్‌గాంధీ మీద కూడా ఏదో కుట్ర చేయబోతున్నారని అను మానం కలుగుతుందన్నారు. అంతర్జాతీయ న్యాయస్థానం చేత విచారణ జరిపించాలని రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాల పాటి జానీ డిమాండ్ చేశారు.

# బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

**పథకాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకు వెళ్లాలి - మాజీ ఎమ్మెల్యే యరపతినేని**



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంనందు గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అధ్యక్షతన పట్టణంజలోని క్లస్టర్ ఇంచార్జీలకు, యూనిట్ ఇంచార్జీలకు, 278 నుండి 304 బూతులకు చెందిన బూత్ కన్వీనర్లకు, బూత్ ఇంచార్జీలకు, నాయకులకు కార్యకర్తలకు బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం పనితీరుపై వారి బూతులకు సంబందించిన సమస్యలపై సమీక్షా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షలో భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, గ్యారెంటీ కార్డులను ప్రతి కుటుంబానికి అందజేసి, 2024 లో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే, ఒక్కో కుటుంబానికి ఎన్ని పథకాలు వర్తిస్తాయో అందరికీ అర్థమయ్యే విధంగా వివరించి, ప్రతీ కుటుంబానికి గ్యారెంటీ కార్డు ఇవ్వాలని చెప్పి యరపతినేని క్లస్టర్ ఇంచార్జీలకు,యూనిట్ ఇంచార్జీలకు, 278 నుండి 304 బూతులకు చెందిన బూత్ కన్వీనర్లకు, బూత్ ఇంచార్జీలకు, నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు చెయ్యడం జరిగింది. బూతుల్లో ఉన్న సమస్యల గురించి అదేవిధంగా పార్టీ బలోపేతానికి అవసరమైన వివిధ అంశాలపై చర్చించడం జరిగింది.

# సీఎం హామీ నీటీ మూట...రాజధానిలో అంగనవాడిలు నిరవధిక సమ్మె



తుళ్లూరు మేజర్ న్యూస్ : ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని అంగన్వాడీలు నిరసన గళం విప్పారు గురువారం రాజధాని ప్రాంతమైన మండల కేంద్రం తుళ్లూరు లో అంగన్వాడీలు నిరవధిక కొనసాగుతుంది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలైన అని అన్నారు డిసెంబర్ 8 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేయాలని సిఐటియు ఏఐటియు సి ఎఫ్ టు యు అనుబంధ అంగన్వాడి సంఘాల రాష్ట్రం కమిటీలు నిర్ణయించిన మేరకు ఈ నిరవధిక సమ్మెను చేస్తున్నట్లు అంగన్వాడీలు వెల్లడించారు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రాష్ట్రంలో అంగన్వాడీలందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు మినీ సెంట్రల్ ను మెయిన్ సెంట్రల్ గా మార్చాలని ఆశా వర్కర్ల తో పాటు సమానంగా వేతనం ఇవ్వాలని మినీ వర్కర్లకు ప్రమోషన్లు అందించాలని ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని తదితర డిమాండ్లతో నిరసనగలం విప్పారు వేతనాలతో పాటు మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలని అదేవిధంగా రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాల పెంచాలని సంక్షేమ పథకాలను పేదలకు ఇచ్చే విధంగా అంగన్వాడీలు కూడా అమలు చేయాలని కోరారు హెల్పల ప్రమోషన్లు వయోపరిమితిని 50 సంవత్సరాలు పెంచాలని అంగన్వాడీలపై రాజకీయ జోక్యం నివారించాలని తదితర డిమాండ్లను తో వారు నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో మండలంలోని పలు అనుబంధ సంస్థలు రాజకీయ పార్టీలు వారికి సంఘీభావం ప్రకటించాయి.

# నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి: ఎస్పి



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: తమ పరిధిలో నేరాల నియంత్రణపై అధికారులు దృష్టిసాదించాలని జిల్లా ఎస్పీ ఆరిఫ్ ఆఫీజ్ కోరారు. గుంటూరు జిల్లా పోలీస్ అధికారులతో పోలీసు కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో గురువారం నేర సమీక్షా సమావేశంను జిల్లా ఎస్పి ఆరిఫ్ హఫీజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రౌడీ షీటర్లను బైండోవర్ చేయాలని అలాగే ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచాలని చెప్పారు. ప్రతి కదలికను ఎప్పటి కప్పుడు స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బం ది పరిశీలించాలని సూచించారు. గుంటూరు జిల్లా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్ లో ఉన్న వివిధ కేసుల్లో ఎన్ బి డబ్ల్యూ ఎస్ సాద్యమైనంత వరకు వారెంట్ ఎగ్జిక్యూట్ చేసి ముద్దాయిలకు శిక్ష పడేలా చేయాలని అధికారులను ఆదేశించారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో కాలేజీలు, బస్ స్టాండు, రైల్వే స్టేషన్ మరియు ముఖ్యమైన ప్రాంతాల్లో పర్యటించి విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఎన్డిపిఎస్ మరియు ఎక్సైజ్ కేసులను త్వరగా ఫైనలైజ్ చేయాలని అధికారులను కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించిన 'జగనన్నకు చెపుదాం' పిర్యాదులకు అదిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. గుంటూరు జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో నమోదు అయిన ఎక్సైజ్ కేసులను 10 లీటర్ల లోపు పట్టుబడిన మద్యం కేసులకు సంబంధించి వారు జిల్లా ఎక్సైజ్ కమీషనర్ కార్యాలయంలో పరిష్కారం చేసుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎక్సైజ్ కేసులను త్వరగా ఫైనలైజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. నేరసమీక్ష సమావేశంలో లాంగ్ పెండింగ్ కేసులను, 2020, 2021, 2022, ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు జిల్లాలో నమోదైన కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకొన్నారు. సాధ్యం అయినంత వరకు త్వరగా దర్యాప్తు పూర్తి చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. గుంటూరు జిల్లా పోలీసు యంత్రాంగం విధి నిర్వహణలో నిజాయితీగా, నిక్కచ్చిగా ఎటువంటి అవినీతి ఆరోపణలకు తావు లేకుండా జవాబుదారితనంతో, క్రమశిక్షణ తో వ్యవహరించాలని పేర్కొన్నారు. ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని, తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీసు స్టేషన్ వచ్చే ఫిర్యాదు పట్ల మర్యాదగా ఉండాలని, వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు డి.జి.పి గ పంపిన సర్కులర్ ప్రకారం నడుచు కోవాలని సదరు సర్కులర్ ప్రకారం నోడల్ అధికారిగా ట్రాఫిక్ డి ఎస్ పి వుంటారని తెలిపారు. అదే విధంగా పోక్సో యాక్ట్ కేసులు, మహిళలకు సంబంధించిన కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, ప్రాపర్టీ కేసులు, మిస్సింగ్ కేసులు, మొదలైన కేసుల దర్యాప్తు పూర్తి చేయాలని 1 జిల్లా ఎస్పీ అధికారులకు సూచించారు. గంజాయి విక్రయాలను సమూలంగా అరికట్టడానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. ఎవరైనా జిల్లా వ్యాప్తంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుచున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లో అలాంటి వారిని ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ నేర సమీక్ష సమావేశంలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించి, బాలబాలికల, మహిళల మిస్సింగ్ కేసుల గురించి, ఓపెన్ డ్రింకింగ్ కేసులు గురించి జిల్లా ఎస్పీ సమీక్షించారు. జైలు నుండి విడుదలైన పాత నేరస్థులపై నిఘా ఉంచాలని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. అదే విధంగా జైలు నుంచి బయటకు వచ్చిన వారిపై నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. ఏదైనా దొంగతనం జరిగిన వెంటనే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, నేరస్థుడు వదిలిన సాక్ష్యాదారాలు, సిసి కెమెరాల ఫుటేజీలను క్రోడీకరించి ముద్దాయిలను పట్టుకొని, వారి వద్ద నుండి పూర్తిమొత్తంలో దొంగిలించబడిన సొమ్ము రికవరీ చేయాలన్నారు. పెండింగ్ కేసులను రిజన్ వైజ్ గా విశ్లేషించి వాటి దర్యాప్తు పూర్తి చేయా లని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించి దర్యాప్తును సాధ్యం అయినంత వరకు త్వరగా పూర్తి చేయాలని అధికారు లను ఆదేశించారు. మహిళలు, బాలికలు, చిన్నారు లు అదృశ్యం అయినట్లు పిర్యాదు అందిన వెంటనే ఏ విధమైన అలసత్వం చూపించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో రాత్రిపూట గస్తీ నిర్వహించే సిబ్బందికి సంబంధిత స్టేషన్ ఎస్.హెచ్.ఓ బ్రీఫింగ్ నిర్వహించి పంపాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు ఎక్కువగాజరుగుతున్నాయన్నారు. కనుక బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నేర సమీక్ష సమావేశంలో అడ్మిన్ అడిషనల్ ఎస్పీ సుప్రజ మేడం, గుంటూరు క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, సెబ్ ఏఎస్పి మహేష్, సౌత్ సబ్ డివిజన్ డి.ఎస్.పి. మహబూబ్ బాషా, తూళ్లూరు డి.ఎస్.పి. పోతురాజు, వెస్ట్ డి ఎస్ పి ఉమామహేశ్వర రెడ్డి, దిశా పోలీసు స్టేషన్ డి ఎస్ పి రామారావు, డి.సి.ఆర్.బి డి.ఎస్.పి .శ్రీనివాస్ రావు, ఎ.ఆర్. డి.ఎస్.పి. చంద్ర శేఖర్ రావు, ఎస్.బి సీఐ బాల సుబ్రమణ్యం, స్పెషల్ బ్రాంచ్ సి ఐ, శ్రీనివాసరావు, ఆర్ఐ లు రాజారావు, థామస్ రెడ్డి, సి సి యస్ సి ఐలు జిల్లా లోని సి.ఐ. లు అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్.ఐలు, ఎస్పీ సిసి శ్రీనివాసరావు, ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు

# టిడిపి నేత రాజవర్ధన్ నూతన చర్చి నిర్మాణానికి 40,000 ఆర్థిక సహాయం



తుళ్లూరు మేజర్ న్యూస్ : మసదోనియా గ్రేస్ మినిస్ట్రీస్ చర్చి పాస్టర్ కరుణాకర్ విజ్ఞప్తి మేరకు నూతన చర్చ్ అవసర నిమిత్తం 40 వేల రూపాయల విలువగల 80 లీటర్ల పెయింట్ మరియు 60 కేజీల వాల్ కేర్ ను తాడికొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేత తోకల రాజవర్ధన్ గురువారం అందజేశారుఈ సందర్భంగా తోకల రాజవర్ధన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ క్రైస్తవులకు ఎంతో మేలు చేస్తే జగన్మోహన్ రెడ్డి క్రైస్తవ ఓట్లతో గెలిచి నేడు క్రైస్తవులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు.తెలుగుదేశం క్రైస్తవులకు క్రిస్టియన్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 100 కోట్ల పైగా నిధులు మంజూరు చేసి క్రైస్తవుల అభివృద్ధికి కృషి చేస్తే జగన్మోహన్ రెడ్డి క్రిస్టియన్ కార్పొరేషన్ ని నిర్వీర్యం చేశాడు అన్నారు. తెలుగుదేశం హయాంలో చర్చిలు నిర్మించుకోవడానికి మరియు చర్చిలు బాగుచేసుకోవడం కోసం సహాయం చేసిందన్నారు. నేడు జగన్మోహన్ రెడ్డి ఒక్క రూపాయి ఇవ్వపోగా క్రిస్టియన్ ఆస్తులను కూడా దోచేస్తున్నారన్నారు. కావున క్రైస్తవులందరూ ఆలోచన చేసి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# వైసిపి రాష్ట్ర విద్యార్థి విభాగం అధికార ప్రతినిధిగా భాను కిరణ్



పెదకాకాని మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైసీపీ విద్యార్థి విభాగ అధికార ప్రతినిధిగా పెదకాకాని(మం) గ్రామానికి చెందిన బండ్లమూడి భాను కిరణను నియమిస్తూ కేంద్ర కార్యాలయ వర్గాలు ప్రకటనను విడుదల చేశాయి. ఈ సందర్భంగా భాను మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని,2024 ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు.

# అంగణవాడిలపై ప్రభుత్వ వైఖరి విడనాడాలి



కొల్లిపర, మేజర్ న్యూస్ : నెల రోజుల నుంచి అంగణవాడి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్న ప్రభుత్వ మొండివైఖరిని విడనాడాలని అంగణవాడి కార్యకర్తలు హెచ్చరించారు.కొల్లిపరలోని అంబేద్కర్ సెంటర్ వద్ద అంగణవాడి కార్యకర్తలు నిరవధిక సమ్మె గురువారం చేశారు.ఈ సమ్మెకు యుటిఎఫ్,ఏపిటిఎఫ్ సంఘాలు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా అంగణవాడి కార్యకర్తలు మాట్లాడుతూ అంగణవాడి కార్యకర్తలను ఎంత బెదిరించిన భయపడేది లేదన్నారు.సూపర్వైజర్స్ స్కూల్ తాళాలు ఇమ్మని అడిగారని ఇంతరాత్ర వస్తువులు మాయమైతే వారిదే బాధ్యతన్నారు.ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన బయపడేప్రసక్తే లేదన్నారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్,ఏపిటిపి నాయకులు కేదార్ నాథ్,సుగుణ కుమారి,నిర్మల జ్యోతి, ములకా శివసాంబిరెడ్డి,వర్ష, స్వర్ణలత,దీప్తి,సునీలా,నాగలక్ష్మీ పాల్గొన్నారు.

# బ్యాగ్ ఆచూకీ చెప్పిన సెల్ ఫోన్



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: బ్యాగ్ లో సెల్ ఫోన్ ఉండటం ఆమెకు కలిసి వచ్చింది. సెల్ ఫోన్ ద్వారా పోగొట్టుకున్న బ్యాగ్ ట్రాఫిక్ పోలీసుల సహకారంతో తిరిగి దక్కింది. వివరాల్లోకి వెలితే.... గురువారం సాయంత్రం గుంటూరు మార్కెట్ ప్రాంతంలో ఒక మహిళ బ్యాగ్ బుజానికి తగిలించుకొని నడుచుకుంటూ వెళుతుంది. ఆ బ్యాగ్ హిమని సెంటర్ ప్రాంతంలో రోప్ తెగి కింద పడిపోయింది. ఆ విషయాన్ని సదరు మహిళ గుర్తించకుండా వెళ్ళిపోయింది . ఆ బ్యాగ్ నందు సుమారు రూ.2 లక్షల నగదు, బంగారు ఆభరణములు మరియు సెల్ ఫోన్ వుంది. కాసేపటి తర్వాత ఆ మహిళ బ్యాగ్ గొట్టుకున్నకున్న విషయం గుర్తించి హిమనీ సెంటర్ వద్దకు వచ్చి వెతికింది. బ్యాగ్ కనిపించకపోవడంతో అక్కడ విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ యస్ఐ మౌలా షరీఫ్, ఇంఛార్జి హెడ్ కానిస్టేబుల్ వెంకటరావు, కానిస్టేబుల్ శ్రీనివాసరావుకు తెలియపరిచింది. వెంటనే స్పందించి వెళ్లి వెదకగా అక్కడ బ్యాగ్ కనిపించలేదు. వెంటనే ఆ మహిళ బ్యాగ్ నందు తన మొబైల్ ఫోన్ ఉందని చెప్పడంతో ఆ నంబర్ కు ఫోన్ చేసినారు. ఒక వ్యక్తి ఫోన్ తీసి బ్యాగ్ రోడ్ మీద ఉంటే మేము తీసుకున్నాము. ఇక్కడ సమీపంలో మార్కెట్ వద్ద ఉన్నామని చెప్పగా యస్ఐ మౌల షరీఫ్ వారి వద్దకు వెళ్ళి బ్యాగ్ ను స్వాధీనం చేసుకొని బాధిత మహిళలకు అందజేశారు. బ్యాగ్ ఆచూకీ చెప్పి అందజేసిన వారిని ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు అభినందించారు.

## యువ గళం పాదయాత్రలో నారా లోకేష్‌తో పులిచిన్న



తుళ్లూరు మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన యువగలం పాదయాత్రలో దళిత జేఏసీ నేత అమరావతి ఉద్యమకారుడు తాడికొండ నియోజకవర్గ టిడిపి నాయకులు పులిచిన్న పాల్గొన్నారు ఎలమంచిలి నియోజకవర్గంలో నారా లోకేష్‌తో కలిసి నడిచారు ఈ సందర్భంగా పులి చిన్న మాట్లాడుతూ అమరావతి వెలుగొందాలంటే తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావాలని అదే దృక్ప థంతో రాష్ట్రవ్యాప్తంగా మా అధినేత చంద్రబాబు నాయుడు ఆయన కుమారు లోకేష్ తో పాటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రమంతా తిరుగుతూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారని అన్నారు రానున్న ఎన్నికలలో తెలుగుదేశం జనసేన సంయుక్తంగా పోటీ చేసి విజయభావుట ఎగరవేస్తారని తెలిపారు.

## మహిళ మోసం చేసిందంటూ వ్యక్తి ఆత్మహత్యయత్నం



తెనాలి,మేజర్ న్యూస్: మహిళ మోసం చేసిందంటూ వ్యక్తి ఆత్మ హత్యయత్నానికి పాల్పడిన ఘటన రూరల్ మండలం కొలకలూరు గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు ఉన్నం విజయబాబు తెలిపిన వివరాల ప్రకారం రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన పినపాటి విజయ అదే గ్రామానికి చెందిన విజయబాబు వద్ద నుండి లక్షలు డబ్బులు తీసుకోగా,అంతేకాకుండా మహిళ ఇంటి నిర్మాణానికి అవసరమై విజయబాబు పీపుల్స్ సొసైటీ బ్యాంక్ లో ఋణం తీసుకుని రూ.4.50 లక్షలు ఇవ్వగా,వడ్డీతో కలుపుకుని రూ.8 లక్షలు అవడంతో,తీసుకున్నప్పటి నుండి బ్యాంక్‌లో నగదు చెల్లించకపోవడంతో బ్యాంక్ అధికారులు విజయబాబుకి నోటీస్ జారీ చేశారు.అంతేకాకుండా కొల కలూరు యూనియన్ బ్యాంక్ లో రూ.లక్ష,తెనాలి కీర్తన ఫైనాన్స్ లో రూ.60 వేలు తీసుకుని ఇచ్చాడు. అప్పులు చెల్లించమని వెంటనే విజయబాబు మహిళ దృష్టికి తీసుకురాగా చెల్లించను అని దురుసుగా సమాధానం చెప్పింది. అనం తరం చెల్లించమని విజయబాబు అడిగితే మహిళ,తన భర్త,కుమారుడు విజయ బాబుపై దాడి చేశారని మనస్తాపానికి గురైన విజయబాబు పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు.తెనాలి జిల్లా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.

## నియోజకవర్గ ప్రజల సేవకు పునర్కితమవుతాను - ధూళిపాళ్ల



పెదకాకాని మేజర్ న్యూస్ : తనను కన్నబిడ్డల హక్కును చేర్చుకున్న పొన్నూరు నియోజకవర్గ ప్రజల సేవకు పునరకితమవుతానని పొన్నూరు మాజీ ఎమ్మెల్యే సంగం డైరీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు గురువారం నరేంద్ర కుమార్ పుట్టినరోజు వేడుకలు పెదకాకాని మండల పరిధిలో అన్ని గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు నరేంద్ర కుమార్ అభిమానులు ఘనంగా నిర్వహించారు అనాథ్రశమాలలో అన్నదాన కార్యక్రమాలు వికలాంగ ఆశ్రమాలలో దుప్పట్ల పంపిణీ వృద్ధాశ్రమాలలో పండ్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించారు పెదకాకాని మండలంలో గురువారం నరేంద్ర కుమార్ జన్మదిన సందర్భంగా పండగ వాతావరణం నెలకొంది భారీ కటౌట్ బ్యానర్లతో పెదకాకానిలోని ప్రధాన కూడళ్లలో అభిమానులు తమ అభిమానాన్ని చాటుకున్నారు తెల్లవారుజాము నుండి ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ ని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కలిసి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు నరేంద్ర కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శివాలయం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ ఆలపాటి సత్యనారాయణ వలివేటి మురళీకృష్ణ కోసం బ్రహ్మారెడ్డి జయరామిరెడ్డి మోజెస్ షేక్ అబ్దుల్ అజీజ్ బోయపాటి రామ్మోహన్ కోసూరి పూర్ణచంద్రరావు డాక్టర్ శివాజీ కుక్కల మల్లికార్జునరావు అజయ్ ధీర్ తదితరులు ఉన్నారు

## జగన్ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి - కోవెలమూడి రవీంద్ర, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్



గుంటూరు, మేజర్ న్యూస్ : రాష్ట్రానికి పట్టిన శని జగన్‌రెడ్డి అని, ఆ శని నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రజలపై ఉందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నాని), జనసేన పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం 44వ డివిజన్ లోని హనుమయ్య నగర్ లో డివిజన్ అధ్యక్షుడు యర్రాకుల శ్రీనివాస్ నేతృత్వంలో "బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిశీలకులు సింహాద్రి కనకాచారి, నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోవెలమూడి రవీంద్ర , బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, డేగల ప్రభాకర్ మాట్లాడుతూ... మద్య నిషేధం చేస్తానని ప్రగల్భాలు పలికిన మాయల జగన్ రెడ్డిరాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చాడని విమర్శించా రు. మళ్లీ మద్యంధరలు పెంచి వైసీపీ సర్కారుకు మద్యం విక్రయాలే ఆదాయవనరులుగా మార్చుకుంటున్నారని ఆరోపించారు. ఎడాపెడా అప్పులు వాడేసి సామాన్యులపై నెత్తిన భారంవేసి రాష్ట్రాన్ని అప్పులాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత సైకో సీఎం జగన్‌రెడ్డికే దక్కుతుందని విమర్శిం చారు.అరాచకపాలనకు రోజులు దగ్గరపడ్డాయని, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న జగన్‌ని జనం ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.గ్రామాల్లో టీడీపీ మేనిఫెస్టోకు, బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమానికి విశేషస్పందన వస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో కన్నసాని రాజా, నూతలపాటి సాంబశివరావు, సిద్దార్థ,మద్దూరి వెంకటేశ్వర్లు,దేవా,శ్రీనివాస్ రావు,విజయ్ పాల్,లావణ్య, పి .విజయలక్ష్మి, గ్యాలం హనుమంతు, బాలాజీ, జనసేన నేతలు పవన్ వెంకీ, రాధా, కరీముల్లా, రోఫ్ చాంద్ మురళి కృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ఇక జైలుకే : మొహమ్మద్ నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్ : బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని 17వ డివిజన్ సంగడిగుంట ఎల్ ఆర్ కాలనీ ప్రాంతాలలో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చే సంక్షేమ ప్రతి ఒక్కరికి వివరిస్తూ విస్తృతంగా ప్రచారం చేస్తున్న గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ మొహమ్మద్ నసీర్ ఈ సందర్భంగా నసీర్ గారు మాట్లాడుతూ తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని వేలకోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న అవినీతిపరుడు 32 ఈడీ కేసులు ఉండి 10 సంవత్సరాలుగా బెయిల్ మీద బయట తిరుగుతున్న జగన్ రెడ్డి 2019 ఎలక్షన్లలో మాయమాటలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి అవినీతి దోపిడీ లక్ష్యంగా రాష్ట్రాన్ని అభివృద్ధికి దూరం చేశాడని ఇసుక, మద్యం, కమిషన్లతో నల్లధనాన్ని వెనకేసుకుంటున్నాడని ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలపై అరాచకాలు దాడులు జరుగుతున్నాయని దేశంలోనే అధిక సంపాదన ఉన్న సీఎంగా జగన్ రెడ్డి ఉంటే దేశంలోనే అధిక అప్పుగా ఉన్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందని లక్షల కోట్లు అప్పుగా తెచ్చి వాటిని దుర్వినియోగం చేస్తూ దోచుకో దాచుకో అనే విధంగా పాలన సాగిస్తున్నాడని 2024 ఎన్నికల తర్వాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జగన్ రెడ్డి అవినీతి అక్రమాలను కచ్చితంగా బయటపెట్టి జగన్ రెడ్డిని పూర్తిగా జైలుకు పంపే కార్యక్రమం చేపడతారని తెలియచేసారు ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు భ్రమసాని శ్రీనివాస్, దొడ్డి నాగరా జు, మల్లెంపూడి శ్రీనివాస్ రావు, గొడుగు గోపి, మాదాసు మురళి, షైక్ అఫ్రోజ్, మాల్యాద్రి, చందులరీ శ్రీను, ఏలూరి నరేంద్ర, శ్రీలక్ష్మి, శ్రీకాంత్, సాధినేని శ్రీనివాస్, టిడిపి కార్పొరేటర్లు యల్లవుల అశోక్, సమత,భారతి, మరియు వజ్జా లక్ష్మి, గుర్వయ్య, హఫీజ్,ఖాసీం వలి, నరసింహా రావు, జనసేన నాయకులు:- ఉత్సాల ఏడు కొండలు,మిద్దె నాగరాజు, లక్ష్మణ్, మని, మహాలక్ష్మి, సరోజినీ, బాజీ, పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన వ్యక్తులపై చర్య తీసుకోవాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గురువారం సాయంత్రం గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పర్యటించారు. తొలుత పొన్నూరు మండలంలోని బ్రాహ్మణ కోడూరు గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమములో పాల్గొన్నారు. అనంతరం పొన్నూరు పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ కు చేరుకొని జై భీమ్ కమిటీ సభ్యులు పొన్నూరు- నిడుబ్రోలు, అంబేద్కర్ సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపరిచిన అగ్రకులానికి చెందిన కుల అహంకారి, సంఘవిద్రోహి ముప్పవరపు శ్రీనివాసరావు ను కఠినంగా శిక్షించాలని అన్నారు. శ్రీనివాసరావు అనే వ్యక్తి మద్యం సేవించి అంబేద్కర్ విగ్రహం పైకి ఎక్కి అవమానపరుస్తూ ప్రవర్తిస్తున్నా, పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించటం అనంతరం జరిగిన పరిణామాలకు పోలీసులే కారణమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రపంచ దేశాలు అంబేద్కర్ రాజ్యాంగం స్ఫూర్తిగా చట్టాలను రూపకల్పన చేస్తున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పట్టణంలో అనేక విగ్రహాలు ఉన్నాయని , కావాలనే శ్రీనివాసరావు అంబేద్కర్ విగ్రహం వద్ద అనుచితంగా ప్రవర్తించి అవమానపరిచాడని తెలిపారు. జరిగిన ఘటనకు నిరసనగా అంబేద్కర్ సంఘాలు, యువకులు నిరసన చేస్తుంటే పోలీసులు లాఠీచార్జ్ చేసి జైల్లో బంధించటంపై పట్టణ పోలీసులపై మండిపడ్డారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలు సైతం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన ది వేల్యూ ఆఫ్ రూపీ అండ్ ఇట్స్ ఆరిజన్ పుస్తకాన్ని పరిగణలోకి తీసుకుంటాయన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచన మేరకే దేశంలో 14 ఫైనాన్స్, 15 ఫైనాన్స్ అమలవుతున్నాయన్నారు. భారతదేశంలో అత్యున్నత సంస్థలైన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్ఐసి లాంటి ఎన్నో సంస్థలను రూపకల్పన చేసింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. అలాగే భారతదేశంలో ఉద్యోగం చేసే స్త్రీలకు మెటర్నటీ లీవ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపకల్పన అన్నారు. అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగంలో భాగంగా ప్రభుత్వంలో విధులు నిర్వహిస్తున్న పోలీసులే ఘటనకు ప్రధాన కారణం అని పేర్కొన్నారు. అనంతరం జరిగిన సంఘటనలపై ఆర్ అండ్ బి అతిథి గృహంలో పోలీసు, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెనాలి డిఎస్పి జనార్దన్ రావు, డిప్యూటీ కలెక్టర్ కే. స్వాతి, డీడీ సాంఘీక సంక్షేమ శాఖ మధుసూదన రావు, పొన్నూరు తహసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్, అర్బన్ సి.ఐ అల్తాఫ్ హుస్సేన్, జై భీం నాయకులు డా. రాజారావు, రాయల్, శామ్యూల్ రత్నంరాజు, వందనం, ఆనంద్, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధూళిపాళ్ల నరేంద్ర జన్మదిన వేడుకలు



పెదకాకాని మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెదకాకానిలోని లియో ఆశ్రమంలో అంగవైకల్యం గల బాలబాలికల మధ్య మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ జన్మదిన వేడుకలను గురువారంకేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. వెనిగళ్ల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి గద్దం శ్రీనివాసరావు మాట్లాడుతూ లియో ఆశ్రమంలోని మానసిక వికలాంగులకు భోజన మరియు దుప్పట్లను పంపిణీ చేశారని తెలిపారు, పేద బడుగు బలహీనవర్గాల పిల్లలకు చదువుకోటానికి తన వంతు సహాయం చేస్తానని తెలిపారు. గతంలో కూడా జిల్లా పరిషత్ హైస్కూల్ కు 50 వేల రూపాయలు పిల్లలకు సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు తిరుమలరెడ్డి, మర్రెడ్డి రామి రెడ్డి, బొల్లా మోజెష్, దానబోయిన దర్గా, దుర్గం కోటేశ్వరరావు, పానకాలరావు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో సహస్ర చండీ మహారుద్ర నవగ్రహ లక్ష్మీ గణపతి మహాయాగ మహోత్సవముల



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి సన్నిధిలో శ్రీ విష్ణుభట్ల ఆంజనేయ చయనులు తెనాలి వారి పూర్తి పర్యవేక్షణలో ది.15.12.2023 నుండి ది.20.12.2023 వరకు శ్రీ కోటి లలితానామ జప యజ్ఞ పూర్వక ఏకాథ సప్తమ సహస్ర చండీ మహారుద్ర నవగ్రహ లక్ష్మీ గణపతి మహాయాగములు జరుగునని ఆలయ సహాయకమీషనరు యన్.శ్రీనివాసరెడ్డి, పాలక మండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు తెలి పారు. ది.15.12.2023 శుక్రవారము ఉదయం గం.8.00 లకు గురువందనం, గోపూజ, యాగ సంకల్పము, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, లక్ష్మీగణపతిహోమము, చండీపారాయణములు, అఖండ దీపారాధన మరియు జపములతో మొదల్కెన వైదిక కార్యక్రమములు ది.20.12. 2023 బుధవారము మహా మంగళ పూర్ణాహుతి, వసోద్ధార,యజ్ఞరక్షాధారణ, వేదాశీర్వ చనం, ఋత్వి క్కులకు సన్మానము, మంగళహారతి, వందన సమర్పణ, విరామ సమర్పణ, విరామసమయ ములలో పండితులచే ధార్మిక ప్రసంగములతో యాగ కార్యక్రమములు పూర్తి అగునని విష్ణుభట్ల ఆంజనేయచయనులు తెలిపారు. ప్రతి రోజు ఉదయం గం. 8.00 నుండి సాయంత్రం గం. 5.00లకు ప్రతి నిత్యము కార్యక్రమములు జరుగునని కార్యక్రమములో భాగముగా 6 రోజులు ప్రాత.. కాలము సాయంకాలముల యందు జరు గు చండీ పారాయణ, చండీహోమము, వనదు ర్గా పారాయణ, వేదపారాయణ, లక్ష్మీగణపతి మహా మంత్ర జపానుష్టానములు, శ్రీ రుద్ర పారాయ ణములు, లలితా సహస్ర నామపారాయణములు, సూర్యనమస్కారములు, అనేక ధార్మిక కార్యక్ర మములు జరుగునని, కావున కార్యక్రమములో విశేషముగా భక్తులు పాల్గొన్ని తీర్థ ప్రసాదములు స్వీకరించి జగన్మాతయొక్క అనుగ్రహమునకు పాత్రులు కావలసినదిగా ఆలయ సహాయక మీషనరు యన్.శ్రీనివాసరెడ్డి, పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

# అత్యాచార బాధితులకు అన్యాయం చేస్తున్నారు

గుంటూరు, మేజర్ న్యూస్ : అత్యాచారబాధితులకు అన్యాయం చేస్తున్న గుంటూరు జిల్లా కలెక్టర్ పై ఎస్సీ ఎస్టీ చట్టం లోని సెక్షన్ 4 ప్రకారం చర్యలు తీసుకోవాలని పత్తిపాడు మండలం పెడగొట్టిపాడు సాంఘిక బహిష్కరణ బాధితులు గురువారం డిమాండ్ చేశారు. గుంటూరు అంబేద్కర్ భవన ప్రాంగణంలో గోట్టిపాడు సాంఘిక బహిష్కరణ బాధితుల నాయకులు బోసి మౌనిక సౌరమ్మ సాంఘిక బహిష్కరణ బాధితులకి జీవో నెంబర్ 90 ప్రకారం ఎఫ్ఓఆర్ నమోదైన దశలో 25% నష్టపరిహారం ఇవ్వాల్సి ఉండగా ఆ విధంగా ఇవ్వకుండా తన చట్టపరమైన విధుల్ని గుంటూరు జిల్లా కలెక్టర్ నిర్లక్ష్యం చేశారని ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం తీసుకోవాల్సిన చర్యలు నిర్లక్ష్యం చేస్తే సెక్షన్ నాలుగు ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది అని అందుకని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గుంటూరు జిల్లా కలెక్టర్పై ఎస్సీ ఎస్టీ చట్టం సెక్షన్ 4 ప్రకారం చర్యలు



తీసుకోవాలని వాళ్ళు డిమాండ్ చేశారు హైకోర్టు రెండు జడ్జిమెంట్లు తీర్పు ఇచ్చిన కానీ కోర్టు తీర్పులని పట్టించుకోకుండా గుంటూరు జిల్లా కలెక్టర్ చాలా నిర్లక్ష్యం చేస్తున్నారని తత్ఫలితంగా బాధితులకు అందాల్సిన లక్షలాది రూపాయలు బాధితులకు అందకుండా పోయినయి అని వారు ఓ పోయారు గుంటూరు జిల్లాలో పెరగట్టిపాడు గ్రామం లో దాడి జరిగిందని సాంగ్ గురి చేస్తారని అయినా బాధితుల పట్ల ఏ మాత్రం సానుభూతి లేకుండా కలెక్టర్ నుంచి కానిస్టేబుల్ వరకు అందరూ కూడా బాధితులు కన్యాయం చేస్తున్నారని బాధితుల కమిటీ నాయకులు వాపోయారు తనపై చేతిలో ఉన్న జిల్లా అధికారుల్ని కలెక్టర్ గ్రామానికి ఈ సంవత్సరం మార్చి నెలలో పంపించి వారిచేత తప్పుడు నివేదికలు రాయించి సాంఘిక బహిష్కరణ జరగలేదని గుంటూరు జిల్లా కలెక్టర్ హైకోర్టులో తప్పుడు నివేదికని కౌంటర్గా ఇచ్చారని బాధితులు వివరించారు ఎస్సీ ఎస్టీ చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తూ చట్టాన్ని అతిక్రమిస్తూ హైకోర్టు తీర్పుల్ని నిర్లక్ష్యం చేస్తున్న గుంటూరు జిల్లా కలెక్టర్పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోకుంటే తమ హైకోర్టులో కోర్టుదికార నేరం వేస్తామని ఎస్ఎస్సి చట్టం సెక్షన్ 4 ప్రకారం కేసు వేస్తామని చెప్పి బాధ్యత కమిటీ నాయకులు మీడియాకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పిల్లి ప్రభావతి నంబూరు రోజు మేరీ బత్తుల అలేఖ్య దేవరపల్లి సువార్తమ్మ తదితరులు కార్యక్రమానికి నాయకత్వం వహించారు

# సక్రమంగా పంట నష్టం నమోదు చేయాలి - కలెక్టర్



గుంటూరు, జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జిల్లాలో మిచాంగ్ తుఫాను ప్రభావంతో నష్టం జరిగిన పంటల ఎన్యూమరేషన్ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో గ్రామ స్థాయి టీములు సక్రమంగా పంట నష్టాన్ని నమోదు చేసేలా అవసరమైన అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకుకొని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె ఎస్ జవహర్ రెడ్డికి తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె ఎస్ జవహర్ రెడ్డి అభివృద్ధి , సంక్షేమ పథకాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. మిచాంగ్ తుఫాను ప్రభావంతో నష్టపోయిన పంటల ఎన్యూమరేషన్, రీ సర్వే, జాతీయ రహదారులకు, ఎంపిఎఫ్సీ గోడౌన్లకు భూసేకరణ, వ్యవసాయం డైరీ డెవలప్మెంట్, చిరు ధాన్యాల ప్రోత్సాహకం, పేదలందరికీ ఇళ్ల పథకం, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం, ఉపాధి హామీ పథకం పనులు, స్వామిత్వ, జల జీవన్ మిషన్ పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె ఎస్ జవహర్ రెడ్డి జిల్లాల వారీగా సమీక్షించి సూచనలు అందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి , సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నష్టపోయిన పంటల వివరాల నమోదు డిసెంబర్ 18 నాటికి పూర్తి చేసి సోషల్ ఆడిట్ కోసం డిసెంబర్ 22 వ తేది వరకు జాబితాలను సచివాలయాల్లో ప్రదర్శించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అభ్యంతరాలను స్వీకరించి నష్టపరిహారం తుది జాబితా వివరాలను డిసెంబర్ 26 వ తేదికి ప్రభుత్వానికి అందిస్తామన్నారు. ఎన్యూమరేషన్ కార్యక్రమాన్ని వ్యవసాయ , ఉద్యాన శాఖాధికారులతో పాటు మండల , డివిజన్ స్థాయి లో ఏర్పాటు చేసిన కమిటీలు నిరంతరం పర్యవేక్షిస్తూ పంట నష్టం జరిగిన ప్రతి ఎకరం వివరాలను నమోదు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం డీఆర్ఓ కే. చంద్ర శేఖర రావు, సీపీఓ శేషశ్రీ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యాన అధికారి రవీంద్ర, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు వెంకటేశ్వర్లు, డ్వామా పీడీ వెంకట శివరామి రెడ్డి, పంచాయితీ రాజ్ ఎస్.ఈ బ్రహ్మయ్య, పాల్గొన్నారు.

# ఏపీలో పది, ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఏపీలో పది, ఇంటర్మీడియట్ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. మార్చి నెలలో పది, ఇంటర్ పరీక్షలు నిర్వహించబోతున్నట్లు ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ గురువారం వెల్లడించారు. మార్చి 18 నుంచి పదో తరగతి, మార్చి 1 నుంచి 15 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 5 నుంచి 20 వరకు ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు పరీక్షలు జరగనున్నాయి.

**పదో తరగతి పరీక్షల షెడ్యూల్ ఇదే..**

18-03-2024 - ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-1 (గ్రూప్-%ూ), 18-03-2024 - ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-1 (కాంపోజిట్ కోర్స్), 19-03-2024 - సెకండ్ ల్యాంగ్వేజ్, 20-03-2024 - ఇంగ్లీష్, 22-03-2024 - గణితం, 23-03-2024 - ఫిజికల్ సైన్స్, 26-03-2024 - బయోలాజికల్ సైన్స్, 27-03-2024 - సోషల్ స్టడీస్, 28-03-2024 - ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-2 (కాంపోజిట్ కోర్స్), 28-03-2024 - ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1 (సంస్కృతం, అరబిక్, పర్షియన్) , 30-03-2024 - ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2 (సంస్కృతం, అరబిక్, పర్షియన్), 30-03-2024 - ఎస్ఎస్సీ వొకేషనల్ కోర్స్ (థియరీ)

# విజయవంతంగా పంట కోత ప్రయోగం



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు మండలం జొన్నలగడ్డ గ్రామమ%శీ%లో వరిలో దిగుబడి అంచనాల కొరకు ఖరిఫ్ 2023కు సంబంధించి పంట కోత ప్రయోగం విజయవంతంగా జరిగినది. దీనిలో భాగముగా గ్రామంలో 4 ప్లాట్లలో పంట కోత ప్రయోగములు చేయుట జరిగినది. ఒక్కొక్క ప్లాటుకు వచ్చిన దిగుబడి వివరాలను అధికారులు నమోదు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎస్ఓ శ్రీనివాసరావు, ఏ.ఎస్. ఓ సుబ్బయ్య శర్మ , వి ఏ ఏ ఆనంద బాబు, ఇన్సూరెన్స్ అధికారి కె. నవీన్, రాష్ట్ర ఉత్తమ రైతు అవార్డు గ్రహీత వంగా నవీన్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ నామా శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో నాడు నేడు పనులు పర్యవేక్షించిన కలెక్టర్



గుంటూరు, మేజర్ న్యూస్ : గురువారం జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి గుంటూరు నగరంలో నాడు నేడు పనులు జరిగిన మున్సిపల్ ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. ఏటీ అగ్రహారం లోని ఎస్ కె బీ ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాల, స్థంబాలగరువులోని చేబ్రోలు మహాలక్ష్మీ, పుల్లయ్య మున్సిపల్ ఉన్నత పాఠశాల, కేవీపీ కాలనీలోని కె ఎస్ ఆర్ జె మున్సిపల్ పాఠశాల, వేణుగోపాల్ నగర్ లోని మన్సిపల్ ఉన్నత పాఠశాలలో నాడు నేడు ద్వారా జరిగిన పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ శైలజ, పశ్చిమ మండల తహశీల్దారు సాంబశివరావు, ప్రధానోపాధ్యాయులు, సమగ్ర శిక్ష అధికారులు పాల్గొన్నారు.

# భారీగా వైస్సార్సీపీ పార్టీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ లో చేరిక



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని మండలం పెదకాకాని గ్రామం వెంగళరావు నగర్ వైస్సార్సీపీ పార్టీ నుంచి సయ్యద్ ఖాజావలి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వలివేటి మురలీకృష్ణ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు సంగం డైరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సమక్షంలో ,సయ్యద్ అబ్దులా,షేక్ రిజ్వన్, నావజ్ షరీఫ్, వెంకటేష్, గులాం గౌస్,షేక్ మియాస్, మున్నా, మీరవాలి, అల్లాబక్షు, నాగుల్ మీరా, ఖలీల్, సయ్యద్ రసూల్, రాభాని, భాషీర్, మౌలాలి, సయ్యద్ సమీర్ తదితరులు 50 మంది వైస్సార్సీపీ పార్టీ కార్యకర్తలు ఈ రోజు తెలుగుదేశం పార్టీలోనికి చేరిన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామం పార్టీ అధ్యక్షులు కుక్కల మల్లిఖార్జున రావు, క్రోసూరి పూర్ణచంద్రరావు, శివాజీ, మేడిద పోతురాజు మోర్ల సురేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి తైక్వాండో పోటీలలో ఎస్వీఎల్ విద్యార్థి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జాతీయ తైక్వాండో పోటీలలో ఎస్.వి.ఎల్ విద్యార్థి బంగారు పతాకం సాధించినట్లు ఎస్.వి.ఎల్ విద్యాసంస్థల డైరెక్టర్ దుట్టా ఉమామహేశ్వరరావు తెలిపారు. గురువారం ఎస్.వి.ఎల్ విద్యాసంస్థలలో జరిగిన కార్యక్రమంలో దుట్టా మాట్లాడుతూ 26 వ జాతీయ నేషనల్ తైక్వాండో పోటీలు ఒంగోలు డా॥ బిఆర్ అంబేద్కర్ భవనంలో ఈ నెల 9,10 వ తేదిలలో జరిగిన 56,60 కె.జీల క్యాటగిరి విభాగంగా 18 సంవత్సరాలు పైబడిన వారు పాల్గొనగా ఈ పోటీలలో ఎస్.వి.ఎల్ ఇంటర్ 2 వ సంవత్సరం చదువుతున్న కొక్కిలిగడ్డ అమర్‌నాథ్ గోల్డ్ మెడల్ సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా అభినందన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్ వి నాగేశ్వరరావు, కోచ్ కె నాగరాజు లు అమర్‌నాధ్‌ను అభినందించగా కళాశాల అధ్యపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పలువురు అభినందనలు తెలిపారు.

## ఇన్సూరెన్స్ వర్తింపచేయాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మండలంలో తుఫాన్ వలన దెబ్బతిన్న పంట పోలాలను తహశీల్దార్ ఎల్ శివరామకృష్ణ, ఎడిఎ జయప్రదలు పరిశీలించారు. మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలో మిచాంగ్ తుఫాన్ వల్ల నీట మునిగిన పంట పోలాలను గురువారం పరిశీలించగా వరి కంకులు మొలకలు రావడంతో రైతులకు ఇన్సూరెన్స్ పథకం వర్తింపచేయాలని దీని వల్ల పంట ఋణాలు రద్దు చేసే అవకాశం ఉంటుందని రైతులు అధికారులను కోరారు. ప్రస్తుత ప్రభుత్వం ఇన్సూరెన్స్ విధానాన్ని రద్దు చేసి ఇన్‌పుట్ సబ్సీడీ ప్రవేశపెట్టిందని, గ్రామాన్ని యూనిట్ గా తీసుకుని 33 శాతం పైగా వరి పంట నష్టం జరిగితే నష్ట పరిహారం అందించేందుకు అవకాశం ఉంటుందని, రైతుకు ఏ మేర పొలం ఉన్నా 5 ఎకరాల వరకు మాత్రమే నష్టపరిహారం అందచేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. మండలంలో పంట నష్ట అంచనాలను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ మాజీ సర్పంచ్ బచ్చు వెంకటేశ్వరరావు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పున్నారావు కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించిన పున్నారావు కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ బందరు మండలం పొతేపల్లి పంచాయతీ పరిధిలో నివాసముంటున్న బొర్రపున్నరావు అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారని తెలిపారు. వారి కుటుంబాన్ని పరామర్శించి జన సైనికుల సహకారంతో పదివేల రూపాయలు మృతుని భార్యకు అందజేశామని అన్నారు. అకస్మాత్తుగా మరణిస్తే లక్ష రూపాయల బీమా భాదితకుటుంబానికి వర్తించకపోవడం దారుణమని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి భాదిత కుటుంబానికి పరిహారం అందేలా కృషి చేస్తామని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, బండిశివ, పవన్, వేముల వెంకటేశ్వరరావు, తోట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థూపం పరిసరాలను పరిశుభ్రం చేయాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** తుఫాన్ మృతుల జ్ఞాపకార్థం నిర్మించిన స్థూపం చుట్టూ పరిశుభ్రం చేయాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మండల పార్టీ బాధ్యులు మునగాల బాలకృష్ణారావు కోరారు. 1977 నవంబర్ 19 న దివిసీమకు వచ్చిన ఉప్పెనలో వేలాది మంది ప్రజలు వేలాదిగా పశువులు, కోళ్ళు మృతి చెందగా నాటి ప్రళయానికి గుర్తుగా మండల పరిధిలోని పులిగడ్డలో ఎత్తైన స్థూపాన్ని ఆ నాడు నిర్మాణం చేపట్టారు. కొంత కాలం స్థూపం బాగోగులు పట్టించుకున్న అధికారులు ప్రస్తుతం పట్టించుకోకపోవడంతో ప్రతి సంవత్సరం నవంబర్ 19 వ తేదిన రాజకీయ నాయకులు తుఫాన్ మృతుల సంస్మరణార్ధం కొవ్వొత్తులు వెలిగిస్తున్నారు. కానీ పరిసరాలను పరిశుభ్రం చేయకపోవడంతో స్థూపం చుట్టూ చిట్టడవిని తలపిస్తుందని బాలకృష్ణ గురువారం అన్నారు. వెంటనే సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకుని స్థూపం చుట్టూ ప్లాట్‌ఫారం ఏర్పాటు చేసి పూల మొక్కలను ఏర్పాటు చేయాలన్నారు.

# 16న ద్వితీయ బాలోత్సవం



**గన్నవరం, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ :** పిల్లల అభిరుచులను, జ్ఞానతృష్ణను ప్రోత్సహించుటకు, సృజనను వెలికితీయడానికి ఈ నెల 16 వ తేదీన గన్నవరం జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో బాలోత్సవం – ద్వితీయ పిల్లల పండుగ నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు బొడ్డు నాగేశ్వరరావు తెలిపారు. గురువారం స్థానిక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల నుండి ప్రభత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. అకడమిక్, సాంస్కృతిక పోటీలు ఉంటాయన్నారు. పోటీలో పాల్గొనే విద్యార్థులు సంబంధిత పాఠశాలల హెచ్ ఎంల దగ్గర నుంచి లెటర్ తీసుకోవాలన్నారు. టీములు 16వ తేదీ ఉదయం గం.9లకు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు రావాలన్నారు. హాజ రయ్యే విద్యార్థులకు భోజన వసతి ఏర్పాటు చేయబడుననీ తెలిపారు. బాలోత్సవం కార్య నిర్వాహక కార్యదర్శి గన్నె వెంకట్రావు మాట్లాడుతూ... ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు, సాంస్కృతిక రంగ నిష్ణాతులకు హృదయపూర్వక అభివందనలు తెలిపారు. మన కంటి వెలుగు, మన కలల మెరుపు మన పిల్లలే అని ఇంటా బయటా వెల్లివిరిసేది, ఆహ్లాదం వెల్లువెత్తేది చిన్నారులతోనే అన్నారు. ఒక పక్క బాలల ప్రతిభా పాటవాలూ, శక్తి యుక్తులూ పెరుగుతున్నాయనీ కొత్త రకమైన ఆటలు, సినిమాలు, సాంస్కృతిక రూపాలు సైతం సెల్ఫోన్లు, ఇంటర్నెట్, టీవీల ద్వారా పిల్లలకు అందుతున్నాయని వివరించారు. మరోవైపు చూస్తే ఆట, పాటలూ, వ్యాయామం, శారీరక శ్రమ తగ్గిపోతున్నాయనీ పుస్తకాల కుస్తీ, పాఠాల బట్టీ, హోం వర్క్ యుద్ధం ఇదే బడిపిల్లల జీవితంగా మారిందన్నారు. ఈ పరిస్థితుల నుంచి పిల్లలను బయటకు తీసుకువచ్చేందుకు బాలోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటిసారి నిర్వహించిన కార్యక్రమం పెద్ద ఎత్తున విజయవంతమైందని గుర్తు చేశారు. బాలోత్సవం ప్రధాన కార్యదర్శి కర్రా వరప్రసాద్ మాట్లాడుతూ.. ఉరుకులు పరుగుల జీవితంలో మానవ సంబంధాలూ బలహీనపడ్డాయనీ కుటుంబ బంధాలూ, స్నేహభావాలు కుంచించుకు పోతున్నాయన్నారు. సహకారతత్వం సడలుతోందన్నారు. పెద్దవారికి, సాటివారికి సేప చేయాలన్న భావన కొరవడుతోందనీ ప్రస్తుతం కుటుంబాల్లో పిల్లలు ఎన్ని నేర్చుకున్నా వాటిని ప్రదర్శించేందుకు వేదికలూ, వేడుకలూ పెద్దగా ఉండటం లేదనీ చెప్పారు. ఇళ్లలో పెద్దవారు ఉండక, ఉన్నా, పిల్లలకు కేటాయించే సమయం చాలక కథలూ కబుర్ల ద్వారా ధైర్యం, శౌర్యం, సేవాగుణం, సహకారతత్వం వంటి వాటి గురించి వినే అవకాశాలు తగ్గిపోతున్నాయని పేర్కొన్నారు. జీవితానికి చదువు చాలా ముఖ్యమే కానీ, పిల్లలు ఒత్తిడితో కష్టపడి కాక ఇష్టపడి చదివే వాతావరణం కావాలన్నారు. వారి అభిరుచులనూ, ఆసక్తులనూ, సృజననూ, జ్ఞానతృష్ణనూ ప్రోత్సహించే పరిస్థితులు వుండాలనీ మనకు ఎంతో ఇస్తున్న సమాజానికి కొంతయినా తిరిగి ఇవ్వాలన్న సామాజిక చైతన్యం పెరగాలన్నారు. కుల, మత తారతమ్యాలు సమసిపోవాలని అంతా ఒక్కటనే భావన పెరగాలి. చిన్నారుల్లో ఇటువంటి విశాల భావనలు పెరగడానికి, సృజనను ప్రోత్సహించటానికి గన్నవరం బాలోత్సవం (పిల్లల పండుగ) నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ బాలోత్సవంలో అకడమిక్, సాంస్కృతిక విభాగాల్లో ఈవెంట్లు జరుగుతాయని, అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, మున్సిపల్, ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులూ పాల్గొనవచ్చు అన్నారు. ఈ బాలోత్సవం దిగ్విజయంగా జరగటానికి భాగస్వాములు కావాలని కోరారు.

# రైతులకు త్వరలోనే పంటనష్టపరిహారం అందజేత



**కంచికచర్ల డిసెంబర్ 14 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులకు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎంపిపి షేక్ మలక్ బషీర్ పేర్కొన్నారు. కంచికచర్ల మండల పరిధిలోని పెండ్యాల గ్రామంలో తుఫాన్ వల్ల దెబ్బతిన్న వరి మిరప పత్తి పంటలను ఎంపిపి స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి గురువారం పరిశీలించారు రైతులు అధైర్య పడవద్దు అని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎంపిపి షేక్ మలక్ బషీర్ మాట్లాడుతూ తుఫాను వలన నష్టపోయిన రైతులకు అండగా నిలుస్తామని. పారదర్శకంగా పంట నష్టం అంచనా వేసి రైతులకు పూర్తి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రకృతి విపత్తుల వల్ల చేతికొచ్చే దశలో వరి పైరు నేలకొరగటం పట్ల బాధను వ్యక్తం చేశారు. మండలంలోని గ్రామాల్లో మిచాంగ్ తుఫాన్ ఉధృతికి దెబ్బతిన్న వరి, మిరప పత్తి పైరులను రైతుల సాధక బాధలు తెలుసుకొని, పంట నష్ట పరిస్థితులను స్వయంగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావుకు అధికారులకు తెలియజేశారు. ఉధృతంగా వీచిన ఈదురు గాలుల వలన వరి పైరు దాదాపు నూరు శాతం



పనలు తడిచిపోయాయని అన్నదాతల కష్టం వర్ణాతీతం అన్నారు నష్టపరిహారం వచ్చేలా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు తో మాట్లాడి కృషి చేస్తానని ఎంపిపి హామీ ఇచ్చారు. ముఖ్యంగా తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు మేలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ధైర్యం చెప్పారు వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తిస్థాయి పంట నష్టం అంచనా నివేదికలను రూపొందిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణ పురోగతి తదితర అంశాలపై సమీక్ష



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. ఎస్. జవహర్ రెడ్డి గురువారం జిల్లా కలెక్టర్లతో వెలగపూడి సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వ్యవసాయం, ఉద్యాన, గృహ నిర్మాణం, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణ పురోగతి తదితర అంశాలపై సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ నగరంలోని కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని జిల్లాలో తుఫాను పరిస్థితి పంట నష్టం తదితర అంశాలపై సిఎస్ కి వివరించారు. తుఫాను ప్రభావానికి జిల్లాలో ప్రాథమిక అంచనాల ప్రకారం 95,970 హెక్టార్లలో వరి, 977 హెక్టర్లలో వేరుశనగ, 711 హెక్టార్లలో మినుము, 540 హెక్టార్లలో మొక్కజొన్న, 250 హెక్టార్లలో పత్తి పంటలకు నష్టం జరిగిందని తెలిపారు. ఈనెల 13న ఇంటర్ మంత్రిత్వ కేంద్ర బృందం జిల్లాలో పర్యటించి పంట నష్టం పరిశీలించిందన్నారు. దెబ్బతిన్న ప్రాంతాల్లో రైతులు మరల విత్తనాలు వేసుకోవడానికి జిల్లాలో 7954 క్వింటాళ్ల మినుము, 350 క్వింటాళ్ల వేరుశనగ,152 క్వింటాళ్ల పెసర విత్తనాలు అవసరమని అంచనా వేసినట్లు తెలిపారు. మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్ (గొడౌన్స్) నిర్మాణ పురోగతికి సంబంధించి మొదటి దశలో జిల్లాకు మంజూరైన 71 గోడౌన్ల నిర్మాణాలకు గాను 30 పూర్తికాగా, మరో 26 డ్రైయింగ్ ప్లాట్ ఫారం నిర్మాణాలతో సహా పూర్తయ్యాయని తెలిపారు. జిల్లాకు కేటాయించిన 5 జన ఔషధి కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే ఫార్మసిస్టులను గుర్తించినట్లు డిసెంబర్లో గా ప్రారంభించుటకు సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు సిఎస్ కు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్వో పెద్ది రోజా, డిపిఓ నాగేశ్వర నాయక్ డిసిఓ ఫణికుమార్ డిఆర్డిఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్ డ్వామా పిడి జివి సూర్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# అమెజాన్ ఇండియా అభ్యాస వైకల్యాలు ఉన్న వ్యక్తులను చేర్చుకుంది

**విజయవాడ, మేజర్ న్యూస్ :** విభిన్నమైన, సమిష్టి వర్క్‌ఫోర్స్‌ను రూపొందించేందుకు తన నిరంతర ప్రయత్నంలో అరోరాను ప్రారంభిస్తున్నట్లు అమెజాన్ ఇండియా ప్రకటించింది. ఇది అభ్యాస వైకల్యాలు ఉన్న వ్యక్తులలో ప్రత్యేక ప్రతిభను పెంచేందుకు, వారికి అర్ధవంతమైన, స్థిరమైన ఉపాధిని అందించేలా దీన్ని రూపొందించారు. ముంబయిలోని కంపెనీ డెలివరీ స్టేషన్‌లోని యువకుల బ్యాచ్‌లోని ప్రతిభను ఉపయోగించుకోవడంలో ఆటిస్టిక్, మేధో వైకల్యం సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి వృత్తిపరమైన శిక్షణనిచ్చే, ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లలోని లాభాపేక్షలేని సంస్థ సోల్‌లోని ఏఆర్‌సితో కలిసి అమెజాన్ ఇండియా పనిచేసిన విజయవంతమైన ప్రారంభిక కార్యక్రమాన్ని ఈ ప్రకటన అనుసరించింది. మా ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రం, క్రమబద్ధీకరణ కేంద్రం, డెలివరీ స్టేషన్ ప్రాంతాలలో ఇప్పుడు 35 మంది అసోసియేట్‌లు పనిచేస్తున్నారు. అమెజాన్ ఇండియా ఈ ఏడాది ఈ తరహా వైకల్యం ఉన్న చాలా మందిని తన వర్కు ఫోర్సులోకి చేర్చుకోవాలని లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఈ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన సందర్భంగా, అమెజాన్ ఇండియా హెచ్‌ఆర్ ఆపరేషన్స్ డైరెక్టర్ లిజు థామస్ మాట్లాడుతూ, "అమెజాన్‌లో, మా కస్టమర్ బేస్‌ను ప్రతిబింబించేలా విభిన్నమైన వర్క్‌ఫోర్స్‌ను సృష్టించడం పట్ల మేము మక్కువ చూపుతూ, మేము విభిన్న దృక్కోణాలను కలిగి ఉన్నాము. కార్యాలయంలో వైవిధ్యంతో మెరుగైన, సమిష్టి వాతావరణాన్ని సృష్టించడంలో సహాయపడుతుందని మేము దృఢంగా విశ్వసిస్తున్నాము. తక్కువ ప్రాతినిధ్యం ఉన్న వారికి అవకాశాలను సృష్టించేందుకు మేము పెట్టుబడి పెట్టాము. అమెజాన్ కొత్త నాయకత్వ సూత్రం "భూమికి ఉత్తమ యజమానిగా ఉండేందుకు ప్రయత్నించండి" అనే నినాదంతో, మేము మా ఉద్యోగులకు విలువ, అవకాశాల భావాన్ని కలిగి ఉండేలా, స్వాగతించే, కలుపుకొని వెళ్లే సంస్కృతిని నిర్మించేందుకు మా ప్రయత్నాలను మరింత బలోపేతం చేసాము. "అరోరా" అనేది అభ్యాస వైకల్యం ఉన్న వ్యక్తుల కోసం నిజంగా కలుపుకొని, సమానమైన కార్యాలయాన్ని సృష్టించే దిశగా మరొక చొరవ" అని వివరించారు. ముంబయి అమెజాన్ డెలివరీ స్టేషన్‌లో అభ్యసన వైకల్యాన్ని కలిగిన అసోసియేట్ ఖుషీ ఠక్కర్ సోల్స్ ఆర్క్ సహకారంతో అమెజాన్ పైలట్ ప్రోగ్రామ్‌లో చేరారు. ఈ కార్యక్రమం ఆమె ఆత్మవిశ్వాసాన్ని, సామాజిక నైపుణ్యాలను పెంపొందించింది. దీని గురించి ఆమె మాట్లాడుతూ, "నేను కార్యాలయంలో భాగమవుతానని ఎప్పుడూ అనుకోలేదు. అమెజాన్‌లో నేను వినియోగదారుల ఆర్డర్‌లను స్కాన్ చేయడం, క్రమబద్ధీకరించడాన్ని నేర్చుకుంటున్నాను. సీనియర్లు, నా సహోద్యోగుల మద్దతుతో, నేను పనిలో కూడా కొత్త విషయాలు నేర్చుకుంటున్నాను. నేను చాలా సంతోషంగా ఉన్నాను.

## హెర్బాలైఫ్ ఇండియా, షులిని యూనివర్శిటీ ద్వారా డైరెక్ట్ సెల్లింగ్లో మేనేజ్మెంట్ ప్రోగ్రాం

Herbalife

**విజయవాడ, మేజర్ న్యూస్ :** గ్లోబల్ న్యూట్రిషన్ కంపెనీ హెర్బాలైఫ్ ఇండియా, హిమాచల్ ప్రదేశ్ సోలన్‌లోని షూలిని యూనివర్సిటీ ఆఫ్ బయో టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్ తొలిసారిగా ఒక ఒప్పందంపై సంతకం చేసినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ), బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బీబీఏ) కోర్సుల్లో డైరెక్ట్ సెల్లింగ్ అనే సబ్జెక్టును చేర్చేందుకు సంయుక్తంగా ముందడుగు వేశాయన్నారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు హెర్బాలైఫ్ తో జరిగిన ఒప్పందంలో భాగంగా షూలిని యూనివర్సిటీ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ డైరెక్ట్ సెల్లింగ్ ఇన్ అకాడమిక్స్ (సీఈడీఎస్ఏ)ను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ చొరవతో హిమాచల్ కు చెందిన ప్రముఖ యూనివర్సిటీలో బీబీఏ, ఎంబీఏ కోర్సుల్లో డైరెక్ట్ సెల్లింగ్ మేనేజ్ మెంట్ ఒక సబ్జెక్టు కావడం గమనార్హమన్నారు. ఈ మేరకు యూనివర్సిటీ యాజమాన్యం 2023-24 కొత్త అకాడమిక్ క్యాలెండర్ లో ఈ కోర్సుకు సంబంధించిన వివరాలను పొందుపరనుందన్నారు. విద్యార్థులకు, వ్యాపారులుగా ఎదగాలని ఆశించే వారికి ఈ కోర్సు వల్ల అనేక లాభాలు జరుగుతాయని ఆశిస్తోంది అశా భావం వ్యక్తం చేశారు. విద్యార్థులకు మాత్ర మాత్రమే కాదు, భారత డైరెక్ట్ సెల్లింగ్ సెక్టార్ కు కూడా ఎంతగానో ఉపయోగపడుతుందనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ హెర్బాలైఫ్ ఇండియా అజయ్ కన్నా వివారించారు.

## ఆడుదాం ఆంధ్రా" కిట్లను అందజేసిన ఎమ్మెల్యే



**నందిగామ, మేజర్ న్యూస్:** పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆడుదాం ఆంధ్రా కిట్లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు సచివాలయ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను పెద్ద వేదికలకు పరిచయం చేయడమే. ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. కొందరు క్రీడల పట్ల ఆసక్తి ఉన్న ఆర్థిక పరిస్థితుల కారణంగా వెలుగులోకి రాలేకపోతున్నారని.. అటువంటి క్రీడాకారులకు ఆడుదాం ఆంధ్రా లాంటి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న టోర్నమెంట్‌లు సదవకాశాలు కల్పిస్తున్నాయని చెప్పారు. నందిగామ పట్టణంలోని పది సచివాలయాలకు 30 కిట్లు మంజూరయ్యాయని, డిసెంబర్ 26 నుంచి క్రీడలు ప్రారంభిస్తామని చెప్పారు. మిచాంగ్ తుఫాను వల్ల కలిగిన పంట నష్ట నమోదు గణంకాలు చేస్తున్నందున డిసెంబర్ 15 నిర్వహించాల్సిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని డిసెంబర్ 26 కు వాయిదా వేసినట్లు చెప్పారు. పట్టణంలోని 10 సచివాలయ పరిధిలో 4529 మంది వివిధ క్రీడలకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, క్రికెట్ కు 1,912 మంది, బ్యాడ్మింటన్ కు 513 మంది, వాలీబాల్ కు 534 మంది, కబడ్డీకి 747 మంది, ఖో ఖో కు 948 మంది క్రీడాకారులు వివరాలను నమోదు చేసుకున్నట్లు వెల్లడించారు. క్రీడలు ఆడడానికి నందిగామ పట్టణంలో జడ్పీహెచ్ హైస్కూల్, డాన్ బోస్కో స్కూల్, ఓసి క్లబ్ లాంటి ఆట స్థలాలను ఎంపిక చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మస్తాను, మున్సిపల్ కమిషనర్ జయరామ్, మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## రామ కృష్ణా పబ్లిక్ స్కూల్లో క్విజ్ పోటీలు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఇంటాక్ భారత జాతీయ కళా సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ సంస్థ మచిలీపట్నం చాప్టర్ వారు స్థానిక జవ్వారుపేటలోని రామ కృష్ణా పబ్లిక్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం ఉన్నతలో వారసత్వం పై క్విజ్ పోటీలు నిర్వహిచారు. 80 మంది విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో క్విజ్ పోటీలో పాల్గొన్నారు. సంస్థ కన్వీనర్ డా ఉడత్తు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటువంటి పోటీలవల్ల పోటీతత్వం అలవడుతుందని తద్వారా సంపూర్ణ వ్యక్తిత్వవికాసానికి తోడ్పడుతుందన్నారు. ముఖ్య అతిధి పల్లపోతు సుబ్రహ్మణ్యం బ్యాంకు చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఇటువంటి పోటీలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సయ్యద్ పీర్, మాజేటి లక్ష్మి కాంతం, యెండూరి వెంకట సుధ, పాఠ శాల ప్రధానోపాధ్యాయులు చిత్తజల్లు రామ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. మెరుగయిన ప్రదర్శన కనబరచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందచేశారు.



## గుడివాడలో టీడీపీ జెండా ఎగరేసి తీరుతాం

### పట్టణ కార్యకర్తల సమావేశంలో రావి, వెనిగండ్ల



**గుడివాడ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జెండాని గుడివాడలో ఎగరేసి తీరతామని పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, పార్టీ సమన్వయ కర్త వెనిగండ్ల రాము పేర్కొన్నారు. పార్టీ గుడివాడ పట్టణ సమన్వయ కర్తలు, నాయకులు, కార్యకర్తల సమావేశం పట్టణ అధ్యక్షులు దింట్యాల రాంబాబు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కోరారు. 20 ఏళ్లగా గుడివాడ అభివృద్ధికి దూరంగా ఉందన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే టీడీపీ తప్పనిసరిగా అధికారంలోకి రావాలన్నారు. అందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. వెనిగండ్ల రాము మాట్లాడుతూ ప్రతి ఒక కార్యకర్తకు తాము అండగా ఉంటామన్నారు. పార్టీ జెండా ఎగరేసి గుడివాడకు పూర్వ వైభవం తెచ్చేందుకు సిద్ధమా అని కార్యకర్తలు, నాయకుల్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అన్ని వార్డుల ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఐసీఐసీఐ హోమ్ ఫైనాన్స్ కార్యకలాపాల విస్తరణ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** భారతదేశంలోని ప్రముఖ హెచ్‌ఎఫ్స్ లలో ఒకటైన ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ, తన విస్తరణ ప్రణాళికల్లో భాగంగా కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో కొత్త శాఖను ప్రారంభించింది. ఇది రాష్ట్రంలో 11వ శాఖ కాగా, మొత్తం మీద కంపెనీకి దేశవ్యాప్తంగా 200కు పైగా శాఖలున్నాయి. కంపెనీ స్థానిక కమ్యూనిటీకి విస్తృత శ్రేణి గృహ రుణాలు, గృహ అభివృద్ధి రుణాలు, కార్యాలయ ప్రాంగణం కోసం రుణాలు, గృహ ఈక్విటీ రుణాలు, లోన్ ఎగైనెస్ట్ ప్రాపర్టీ రుణాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## ఎన్ఎస్ఈ సోషల్ స్టాక్ ఎక్ఛేంజ్‌లో మొట్టమొదటి లిస్టింగ్




**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఎన్ఎస్ఈ సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో భారతదేశం యొక్క మొదటి లిస్టింగ్ జరిగింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఎండీ అండ్ సీఈవో ఆశిష్ కుమార్ చౌహాన్, సెబీ సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ డాక్టర్ ఆర్ బాలసుబ్రమణియం, ఉన్నతి ఫౌండర్ డైరెక్టర్ రమేష్ స్వామి, సెబీ హోల్ టైమ్ మెంబర్ అశ్వనీ భాటియా తదితర ప్రముఖులు సమక్షంలో ఈ లిస్టింగ్ జరిగింది.

## 23 లక్షలకు పైగా స్టైళ్లలో మింత్రా ఈవోఆర్ఎస్-19




**గుంటూరు, మేజర్ న్యూస్ :** భారతదేశంలోని అతిపెద్ద ఫ్యాషన్ షాపింగ్ మహోత్సవాలలో ఒకటైన మింత్రా ఎండ్ ఆఫ్ రీజన్ సేల్ 19వ ఎడిషన్, వివాహాలు, పార్టీలు, హాలిడే సీజన్‌లో లక్షలాది మంది ఫ్యాషన్ ఫార్వర్డ్ షాపర్‌లను ఆకర్షించేలా ప్రారంభించబడింది. ఇందులో 6000కి పైగా ప్రసిద్ధ అంతర్జాతీయ, దేశీయ, డి2సి బ్రాండ్‌ల నుంచి ఫ్యాష న్, బ్యూటీ, జీవనశైలిలో 23 లక్షలకు పైగా ఉత్పత్తులున్నాయి. ఈవోఆర్ఎస్ 19 ఎడిషన్ అసమానమైన స్థాయిలో ఉన్నతమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది.

## నేడే స్వామివారి అక్షింతలు రాక

**కంచికచర్ల డిసెంబర్ 14 మేజర్ న్యూస్ :** అయోధ్య రామ మందిరం ట్రస్ట్ వారు పంపిన శ్రీ సీతారామ చంద్రుల స్వామి వారి అక్షింతలు ఈనెల15 శుక్రవారం సాయంత్రం 3 గంటలకు పరిటాల మీదుగా కంచికచర్లకు చేరుకుంటాయని విశ్వ హిందూ పరిషత్ వీరులపాదు, కంచికచర్ల మండల కమిటీ తెలిపింది. స్వామివారికి పూజ చేసిన అక్షింతలు కంచికచర్ల వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో భద్రపరచడం జరుగుతుంది. డిసెంబర్ 24 వ తారీకు అక్షింతలు రెండు మండలాలలోని అన్ని గ్రామాలకు పంపడం జరుగుతుంది. జనవరి 1నుంచి 15 లోపు అక్షింతలు ప్రతి గ్రామంలో ఇంటింటికి అందజేయడం జరుగుతుందని కమిటీ పేర్కొంది. స్వామి వారి అక్షంతల రాకకు హిందూ బంధువులందరూ ఎదురేగి పరిటాల నుండి మేళ తాళాలతో ఊరేగింపుగా కంచికచర్లకు తీసుకురావాలన్నారు. శ్రీ రామ మందిర నిర్మాణం దాదాపుగా పూర్తయిందని జనవరి 22 న విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి సన్నాహాలు పూర్తయ్యాయని, అయోధ్య రామ మందిరం ట్రస్ట్ పంపిన స్వామి వారి అక్షింతలు స్వాగతించడం పంపిణీ కార్యక్రమంలో హిందూ బంధువులతో పాటు హిందూ సంఘాల వారు కలిసి పాల్గొనాలని కమిటీ విజ్ఞప్తి చేసింది.

## జర్నలిస్టు మీరాకు ఎమ్మెల్యే పరామర్శ



**నందిగామ, డిసెంబర్ 14, (బేజర్ న్యూస్ :** పట్టణంలోని కె.యం.ఆర్. ఆసుపత్రిలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న జర్నలిస్టు మీరా ఖాన్ ని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పరామర్శించారు. ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు



## ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు

నందిగామ డిశంబర్ 14, మేజర్ న్యూస్ : పట్టణంలోని 3 వ వార్డులో గడప గడపకు –మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్ లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి గుండెకు చేరువవుతున్నామని.. ప్రతి గడపకు వెళుతూ ప్రజల కష్టసుఖాలు, సంక్షేమం తెలుసుకునే వీలు కల్పించారన్నారు. నిరుపేదల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు సీఎం జగన్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అవినీతికి తావు లేకుండా పారదర్శక పాలన సాగిస్తున్నారని జగనన్న సహకారంతో పట్టణాభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు అవుతున్నాయని, వార్డులను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలిచి రానున్న ఎన్నికల్లో మద్దతు పలికి విజయాన్ని అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్, వార్డ్ కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడీ వర్కర్ల న్యాయమైన
## డిమాండ్లను పరిష్కరించాలి



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి వర్కర్లు తమ డిమాండ్ల సాధన కోసం చేస్తున్న ఆందోళన ఉధృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే మానవీయ కోణంలో ఆలోచించి సమస్యలను పరిష్కరించాలని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు ప్రభుత్వాన్ని కోరారు. అమరావతిలో సురేష్ బాబు విలేకరులతో మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లు చాలా సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ అనేక రకాల ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో, పట్టణాలలో గర్భిణులు, బాలింతలు శిశువుల సంక్షేమములో అంగన్వాడీ వర్కర్ల పాత్ర కీలకమని తెలిపారు. వాళ్లకు ప్రభుత్వం ఇచ్చే వేతనం ప్రతి నెలా పలుమార్లు జరిగే సమీక్ష సమావేశాలకు హాజరవటానికి అయ్యే ఖర్చులకు కూడా చాలవని సురేష్ బాబు తెలిపారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా వాళ్లకు వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్వాడీ ల ఉద్యమానికి పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు సురేష్ బాబు పేర్కొన్నారు. అంగన్వాడీల ఉద్యమాన్ని కోణంలో ఆలోచించి వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేలా సీఎం జగన్ రెడ్డి చొరవ చూపాలని సురేష్ బాబు కోరారు.

### సమస్యల పట్ల ఎగబల్ చేస్తున్న కృషి చాలా అభినందనీయం



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : రాష్ట్ర మైనారిటీస్ కమిషన్ చైర్మన్ గౌరవ ఇగబాల్ అహ్మద్ ఖాన్‌ని కలిసిన ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎండీ సద్రుద్దీన్ ఖురేషి రాష్ట్రంలో మైనారిటీల సమస్యల పట్ల ఎగబల్ చేస్తున్న కృషి చాలా అభినందనీయం అని సద్రుద్దీన్ అన్నారు. ముస్లింల సమస్య ల పట్ల ఎల్ల ఎల్లప్పుడు కృషి చేస్తాను అన్నారు.

### రైతులని ఆదుకోవాలని రైతు సంఘాలు ధర్నా



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో తుఫాన్‌కి గురైన పంటలకి ఎకరానికి 40000 నష్టపరిహారం ప్రభుత్వం ఇచ్చి రైతులని ఆదుకోవాలని అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద రైతు సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నుంచి కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, కృష్ణాజిల్లా రైతులు మీడియా కోఆర్డినేటర్ పామర్తి లక్ష్మణ్ పాల్గొన్నారు.

### చిన్నారి త్వరగా కోలుకోవాలి



అవనిగడ్డ మేజర్ న్యూస్ : బ్లడ్ క్యాన్సర్‌తో చికిత్స పొందుతున్న చిన్నారి రాజ్‌కుమార్‌కు కోడూరు జిల్లా పరిషత్ హై స్కూల్ పూర్వ విద్యార్థులు 2003–2004 10 వ తరగతి బ్యాచ్ 25 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. కోడూరు మండల పరిధి లోని సాలెంపాలెం గ్రామానికి చెందిన గూదా రాజకుమార్ 5 సంవత్సరాల చిన్నారికి బ్లడ్ క్యాన్సర్ రావడంతో విజయవాడ మనిపాల్ హాస్పటలతత్ లో చికిత్స పొందుతున్నాడు. వీరి తల్లిదండ్రులు రోజువారి కూలీపనులు చేసుకుని జీవనం గడిపే నిరుపేదలు కావడంతో చిన్నారికి రోజు రక్తం మార్చాల్సిన పరిస్థితి ఏర్పడటంతో సహృదయతతో స్పందించి చిన్నారికి తమ వంతు సాయంగా గురువారం విజయవాడలోని మనిపాల్ ఆసుపత్రికి వెళ్ళి తల్లిదండ్రులను ఓదార్చి ధైర్యం చెప్పి 25 వేల రూపాయల నగదును అందచేశారు. అందచేసిన వారిలో తిమ్మన వీరేంద్రనాయుడు, జి సుందరరావు (స్టూడియో సుందర్ ), అప్పికట్ల నరసింహారావులు ఉన్నారు. చిన్నారి తల్లి దండ్రులు పూర్వ విద్యార్థుల్లోని ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేశారు.



### మోకాళ్లపై నిలబడి అంగన్వాడీ కార్యకర్తలు సమ్మె

నందిగామ, డిసెంబర్ 14, మేజర్ న్యూస్: సుప్రీంకోర్టు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని కోరుతూ డిసెంబర్ 12 నుండి నిరవధిక సమ్మె లో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు గోపాల్ మాట్లాడుతూ సమస్యల పరిష్కరించాలని అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా మార్చి 20వ తేదీ నిర్వహించిన ఆందోళన ఫలితంగా శాసన మండల్లో ఐసిడిఎస్ మంత్రి ఇచ్చిన హామీ నెరవేరలేదు సెప్టెంబర్ 25న చలో విజయవాడ నిర్వహించిన ఫలితంగా అక్టోబర్ 9వ తేదీన ఐసిడిఎస్ డైరెక్టర్‌తో చర్చలు జరిగిన సమస్యలు పరిష్కారం లేదు అన్నారు. అంగన్వాడీలకు ముఖ్యమంత్రి హామీ ప్రకారం తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలి అన్నారు. ఎఫ్ ఆర్ ఎస్ సి ఆపు రద్దు చేయాలి అన్ని యాప్లు కలిసి ఒకే యాప్ గా మార్చాలి.సర్వీసులో ఉండగా చనిపోయిన కుటుంబంలో ఒకరు ఉద్యోగం ఇవ్వాలి బీమా సౌకర్యం అమలు చేయాలి. లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలి ఆయిల్ కందిపప్పు క్వాంటిటీ పెంచాలి.అంగన్వాడి సెంటర్లకు వచ్చే ప్రీ స్కూల్ పిల్లలకు అమ్మ ఒడి అమలు చేయాలి యూనిఫామ్ ఇవ్వాలి సెంటర్లో మౌళిక సదుపాయాలు కల్పించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్‌వి ఫ్‌ఇ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్,షేక్.హసేన్,అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి కె.సరళ,సెక్టార్ లీడర్స్ వెంకట్రావమ్మ,సుజాత, వనీత,పిచ్చిమ్మ,లక్ష్మీ,వెంకయ్మ,తదితరులు పాల్గొన్నారు.

### మూడవ రోజుకు చేరిన
## తపాలా ఉద్యోగుల దేశవ్యాప్త సమ్మె




మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న వేతన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు గురువారం మచిలీపట్నం పోస్టాఫీసు పరిధిలో పనిచేస్తున్న గ్రామీణ డాక్ సేవక్లు నిరవధిక సమ్మెకు దిగారు. ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్, నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్స్ సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా మచిలీపట్నం పోస్టాఫీసు లో పనిచేస్తున్న గ్రామీణ తపాలా సిబ్బంది సమ్మె పాటించారు. జిడిఎస్ సంఘ నాయకులు మాట్లాడుతూ 7వ వేతన కమిటీలో అమలు కాని అన్ని అంశాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ డాక్ సేవకులకు సివిల్ సర్వెంట్ హోదాను ఇవ్వాలని, 8 గంటలు పని విధానం అమలు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్సు రూ.5 లక్షలు, గ్రాట్యుటీ రూ. 5 లక్షలకు పెంచాలని కుటుంబ సభ్యులందరికి వైద్యసేవలు అందించాలని తదితర డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిడిఎస్ సంఘం నాయకులు ఎస్. శ్రీవరరావు, కె. అమలేశ్వరరావు, టీఎన్ఆర్ ప్రకాష్, బి. రామకృష్ణ, యం.వెంకటేశ్వరరావు, ఎ.దుర్గప్రసాద్, మహిళ సిబ్బంది పాల్గొన్నారు.

# స్పందన మానసిక వికాస కేంద్రం సేవలు అద్భుతం

### స్రవంతి విద్యాసంస్థల అధినేత
### కొమ్మినేని రామకృష్ణ



గన్నవరం, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ : ప్రస్తుతం విద్యాసంస్థ నిర్వహించడమే చాలా కష్టమని ఇలాంటి పరిస్థితులలో స్పందన మానసిక వికాస కేంద్రం సేవలు అద్భుతమని స్రవంతి విద్యా సంస్థ అధినేత కొమ్మినేని రామకృష్ణ అన్నారు. గన్నవరం ప్రాంతంలో దివ్యాంగులకు ఒక వరం స్పందన మానసిక వికాస కేంద్రమని కొమ్మినేని అన్నారు. ఈ సందర్భంగా స్రవంతి హైస్కూల్ లో గురువారం నాడు కొమ్మినేని మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ సమాజానికి అత్యుత్తమమైన సేవలను అందిస్తున్న సంస్థ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ సేవలు వెనలేనివని, స్పందన లో దివ్యాంగులకు ఉచితంగా విద్యా వైద్యం రవాణా భోజన సదుపాయాలు అందించడం చాలా గొప్ప సేవని ఆయన అన్నారు. స్పందన లాంటి సంస్థలను సామాజిక బాధ్యత తో ప్రోత్సాహం అందించడం ఎంతో అవసరమని, హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో చేస్తున్న గొప్ప సేవాకార్యక్రమాలకు కొమ్మినేని అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో స్పందన మానసిక వికాస కేంద్రానికి మరింత సహాయం అందిస్తామని స్రవంతి విద్యాసంస్థ అధినేత కొమ్మినేని రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ మాట్లాడుతూ స్రవంతి విద్యా సంస్థ అధినేత కొమ్మినేని రామకృష్ణ ఎంతో దాతృత్వంతో స్పందన మానసిక వికాస కేంద్రానికి సహకారాలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గన్నవరం స్రవంతి విద్యాసంస్థ గొప్ప సంస్థని గత మూడు దశాబ్దాలుగా అతి తక్కువ ఫీజులతో పేద విద్యార్థులకు కార్పోరేట్ విద్యను అందిస్తున్న విద్యావేత్త కొమ్మినేని రామకృష్ణ ని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ అన్నారు. గన్నవరం మండలం దావాజిగూడెం లో డిసెంబర్ 3 న హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో స్పందన మానసిక వికాస కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఎంతో ఘనంగా జరిగిందని, ఈ కార్యక్రమం నకు అతిథిగా కొమ్మినేని ని పిలవడం జరిగిందని కానీ అనుకొని పరిస్థితులలో హాజరు కాలేదని వారు స్పందన నకు చేస్తున్న సహకారాని కి ఈ సమాజానికి చేస్తున్న సేవలను గుర్తించి హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో కొమ్మినేని కి సత్కరించడం జరిగిందని వెంకట్ తెలిపారు.

# ఇంధన పొదుపు పర్యావరణ పరిరక్షణకు ఎంతో అవసరం



## జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఇంధన పొదుపు పర్యావరణ పరిరక్షణకు ఎంతో అవసరమని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ పేర్కొన్నారు. డిసెంబర్ నెల 14 నుండి 20 వరకు కృష్ణాజిల్లా వ్యాప్తంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం కలెక్టరేట్ వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఇంధన పొదుపు ఆవశ్యకతపై, ప్రజలను చైతన్య పరచేందుకు నిర్వహించిన ర్యాలీకు జాయింట్ కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టరేట్ నుంచి అంబేద్కర్ కూడ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో విద్యార్థులు, విద్యుత్ ఉద్యోగులు, పలువురు వినియోగదారులు నినాదాలు చేస్తూ విద్యుత్‌ను పొదుపు చేయాలంటూ ప్లకార్డులతో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజితా సింగ్ మాట్లాడుతూ ఈరోజు ప్రతి యేటా జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. విద్యుత్ ప్రాధాన్యతను అవసరాన్ని ప్రతిఒక్కరూ గుర్తించాలని తెలిపారు. విద్యుత్‌ను ఆదా చేసే పరికరాలను ఎక్కువగా వినియోగించాలని సూచించారు. ఇటువంటి ఎన్నో అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ డే అనేది ఇంధన పొదుపు ప్రాముఖ్యత గురించి భారతదేశంలోని ప్రజలలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, ఎలక్ట్రికల్ ఈఈ మన్నెం భాస్కరరావు, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ చంద్రయ్య, పర్యాటక శాఖ జనరల్ మేనేజర్ రామ్ లక్ష్మణ్ తదితర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.



## భవితలో దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మండలంలోని భవిత సెంటర్‌లో దివ్యాంగుల దినోత్సవ వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ నెల 3 వ తేది ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించవలసిన కార్యక్రమం తుఫాన్ కారణంగా నిర్వహించలేకపోవడంతో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం.ఇ.ఒ 1 ఎన్ శివశంకర్‌రావు, ఎం.ఇ.ఒ 2 అన్నపరెడ్డి పిచ్చయ్యలు పాల్గొని భవిత విద్యార్థులకు నిర్వహించి ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఐ.ఇ.ఆర్.టి.లు నాగమణి, నాగదుర్గ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు స్వీట్లు, బహుమతులను రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎం.రాజారావు, సెకండ్ గ్రేడ్ టీచర్ శ్రీనివాసరావు అందచేశారు.

## నేడే అమరజీవి పొట్టి శ్రీరాముల వర్ధంతి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** శుక్రవారం అమరజీవి పొట్టి శ్రీరాములు 71 వ వర్ధంతిని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు కొల్లిపార రాధాకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు పోలీస్ స్టేషన్ సమీపంలో గల పొట్టి శ్రీరాములు, గాంధీ విగ్రహాలకు పూలాభిషేకం అనంతరం 200 మంది నిరుపేదలకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్ రమేష్, ప్రపంచ ఆర్యవైశ్య మహా సభ కృష్ణాజిల్లా అధ్యక్షులు యక్కలి మణిదీప్‌లు పాల్గొంటారని ఆర్యవైశ్య సోదరి, సోదరిమణులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## తెలుగు గళా పురస్కారా పోటీలలో పాల్గొనండి

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ :** రాష్ట్ర అధికార భాషా సంఘం, ఎన్టీఆర్ జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే తెలుగు గళ పురస్కారాల సందర్భంగా నిర్వహించే పోటీలలో విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనపరచాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు కోరారు. తెలుగు గళా పురస్కారా పోటీల కరపత్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు నగరంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు ప్రసార మాధ్యమాల్లో వ్యాఖ్యాతలుగా, ప్రయోక్తలుగా, న్యూస్‌రీడర్లుగా పనిచేస్తున్న ప్రతిభావంతులకు తెలుగు గళా ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరుగుతుందన్నారు. పురస్కారాలను పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు పోటీలను నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు, యువతకు, తెలుగు భాషా, సాహిత్యం పట్ల మక్కువ, ఆసక్తి పెంచేలా ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం లో గల నలంద డిగ్రీ కాలేజీలో సృజనాత్మక రచన (మీ ఉత్సాహాన్ని పెంచుకోండి) వార్త పఠనం(ఆత్మ విశ్వాసంతో చదవండి ) చిక్కుముడి విప్పుదాం(బృంద చర్చ) పుస్తక సమీక్ష (గ్రంథ విమర్శ ) వ్యంగ్య చిత్రాలు వార్త వివరణ వంటి అంశాలపై పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠశాలలు, కళాశాలల స్థాయి విద్యార్థిని విద్యార్థులు పోటీలలో పాల్గొనాలని 15వ తేదీ ఉదయం 9 గం.ల నుండి పోటీలు నిర్వహించడం జరుగుతుందని పోటీలలో విజేతలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ప్రశంసా పత్రము, బహుమతి తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఇవ్వబడతాయని ఆసక్తిగల విద్యార్థులు 9490369197, 7989361875 నెంబర్లందు సంప్రదించాలని అధికార భాషా సంఘం అధ్యక్షులు పి. విజయబాబు తెలిపారు.

## ప్రభుత్వం తెచ్చిన భూహక్కుల చట్టం - 2023 వలన ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** భూహక్కుల చట్టం 2023 ను వెంటనే ఉపసంహరించాలని రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన కృష్ణా జిల్లా అధ్యక్షుడు, పి.వి. ఫణి కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పివి ఫణికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూహక్కుల చట్టం–2023 ను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ రాష్ట్రంలోని పలువురు న్యాయవాదులు రిలే నిరాహారదీక్షల శిబిరాన్ని రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో నిర్వహిస్తున్నారు అన్నారు. భూమి కి సంబంధించిన సివిల్ వివాదాలను ఇప్పటివరకు సివిల్ కోర్టులు విచారించి, తీర్పులు చెప్పేవి. అయితే భూ సంబంధిత కేసులు సివిల్ కోర్టుల్లో ఎక్కువ కాలం పెండింగ్ లో ఉంటున్నాయనే కారణంగా, వీటి సత్వర పరిష్కారం కోసం అని రాష్ట్ర ప్రభుత్వం భూహక్కుల చట్టం 2023 ను తీసుకొచ్చింది. ఈ చట్టం లోపభూయిష్టంగా ఉందని ఈ చట్టం వలన అస్తి రక్షణ హక్కు సామాన్యుడి నుండి తీసివేశారు అన్నారు. భూ వివాదాల పరిష్కారం బాధ్యత రెవిన్యూ యంత్రాంగ చేతిలో పెట్టడం వలన ప్రజలకు మేలు కంటే కీడే ఎక్కువ అన్నారు. ఈ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది. కావున అధికార పార్టీ నాయకులు రాజకీయ వత్తిళ్ల కు తలవొగ్గి అర్హులకు అన్యాయం చేసే అవకాశం ఉందన్నారు. ఈ చట్టాన్ని అడ్డుపెట్టుకొని అధికార పార్టీ నాయకులు తమకు ఇష్టంలేని వారిని ఇబ్బందిపెట్టే అవకాశం ఉంది. ఈ చట్టం వలన ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, ఈ చట్టానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తున్న రాష్ట్రంలోని న్యాయవాదులకు రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన తరుపున సంపూర్ణ మద్దతు తెలియచేస్తున్నాము అన్నారు.

## యువగళం ముగింపు పాదయాత్ర శంఖారావాన్ని విజయవంతం చేయాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నారా లోకేష్ యువగళం ముగింపు పాదయాత్ర సందర్భంగా నెల్లిమర్ల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తలపెట్టిన ఎన్నికల శంఖారావంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి మండలి బుద్ధప్రసాద్ తెలుగుదేశం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించగా, మండలి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేసుకుంటేనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని ప్రజలు పట్టిపీడిస్తున్న సైకో జగన్‌ను గద్దె దించాలని మండలి అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులకు, క్లస్టర్లకు యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లకు బాబు షురిటీ, భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోనికి విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి మానిఫెస్టోలోని అంశాలను ప్రజల్లోనికి తీసుకువెళ్ళి వివరిస్తూ ఇంటింటికి వెళ్ళి గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని, వైసిపి ప్రభుత్వంలో జరుగుతున్న అరాచకాలను వివరించాలన్నారు. తుఫాన్ వచ్చి 10 రోజులు కావస్తున్నా పంట నష్ట అంచనాలు వేయడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని, రైతాంగ సమస్యలపై పోరాటానికి పార్టీ సిద్దంగా ఉందని చెప్పారు. వైసిపి ప్రభుత్వంపై రాష్ట్ర వ్యాప్తంగా వ్యతిరేకత పెరుగుతుందని, 2024లో తెలుగుదేశం, జనసేన పార్టీల కూటమి గెలుపు ఖాయం అన్నారు. అందుకే మొన్నటి వరకు వై నాట్ 175 అన్న జగన్ నేడు సిట్టింగ్ ఎం.ఎల్.ఎ లకు సీటు ఇవ్వకుండా భారీగా మార్పులు చేపడుతున్నట్లు అన్నారు. రాన్ను ఎన్నికల్లో వైసిపికి రాజకీయ సమాధి కట్టడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని మండలి అన్నారు. ఈ నెల 20 వ తేది నెల్లిమర్ల నియోజకవర్గం, భోగాపురం మండలంలోని పొలెపల్లి గ్రామంలో నిర్వహించబడుతున్న ఎన్నికల శంఖారావం కార్యక్రమానికి నియోజకవర్గం నుండి భారీగా ఆ పార్టీ శ్రేణులు తరలిరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మహిళా జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, ఎస్.సి సెల్ అధ్యక్షులు ఎం. ఆదినారాయణ, అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక, చల్లపల్లి, ఘంటశాల మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, బండె శ్రీనివాసరావు, మెండు లక్ష్మీణరావు, మోర్ల రాంబాబు, తుమ్మల చౌదరిబాబు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, దివి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మండల బాలవర్ధన్‌రావు, రాష్ట్ర నాయకులు దిరిశం బాల కోటయ్య, ఆ పార్టీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్ర చూసి వైసీపీ నేతలకు నిద్ర పట్టడం లేదు

**నందిగామ, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కాకాని నగర్ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయంలో గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు దశకు చేరుకున్న సందర్భంగా క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు, సమన్వయ కమిటీ సభ్యులు,పట్టణ తెదేపా కౌన్సిలర్లు మరియు జనసేన,తెలుగుదేశం పార్టీ శ్రేణులు మరియు నందిగామ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తంబాలపల్లి రమాదేవితో కలిసి సమావేశం మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య నిర్వహించారు. ఈ సందర్భంగా సౌమ్య





మాట్లాడుతూ ఈ నెల 20వ తారీఖున నారా లోకేష్ యువగళం పాదయాత్ర చివరి దశకు చేరుకొనుంది.నందిగామ నియోజకవర్గం నుంచి తెదేపా శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లి లోకేష్ పాదయాత్ర ముగింపు కార్యక్రమంలో పాల్గొనాలి.గ్రామ గ్రామాన, వార్డులలో ప్రతి ఒకరు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి.భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజలలోకి విస్తృతంగా తీసుకువెళ్ళాలి.అందరూ సమన్వయంతో ఈ కార్యక్రమాలు విజయవంతం చేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపిన యరపతినేని



పిడుగురాళ్ల రూరల్,మేజర్‌న్యూస్: అంగన్ వాడి వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెల్లో భాగంగా ఈరోజు పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయ సమీపంలో అంగ న్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (పల్నాడు ఏరియా కమిటీ) ఆధ్వర్యంలో నిర్వహించిన నిరవధిక సమ్మెకు మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సం ఘీభావం తెలిపి, మద్దతు ప్రకటించి, వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## శబరిమల యాత్రకు బయలుదేరిన 200 మంది స్వాములు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి పట్టణం నుండి శబరిమలై యాత్రకు శ్రీ విఘ్నేశ్వర అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో 200 మంది స్వాములు స్థానిక అచ్చంపేట రోడ్ లోని శివాలయం వద్ద నుంచి బయలుదేరి వెళ్లారు. శబరిమల అయ్యప్ప స్వామి మండల కాల దీక్షను ముగించుకుని దాదాపు 200 మంది స్వాములు శబరిమల యాత్రకు బయలుదేరడం జరిగింది. దీంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. స్థానికులు, స్వాముల కుటుంబ సభ్యులు, భక్తులు అనేకమంది ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ, రైతు క్షేమమే ధ్యేయంగా విల్లోవుడ్



మాచర్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అమ్మాని జమ్మలమడక గ్రామంలో పర్యావరణ పరిరక్షణ, పురుగు మందుల వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి హాంకాంగ్ దేశానికి చెందిన ప్రముఖ పురుగు మందుల కంపెనీ విల్లోవుడ్ కెమికల్స్ లిమిటెడ్ వారు రైతు సదస్సు నిర్వహించారు. ఆ సమావేశానికి ముఖ్య అతిథిగా కంపెనీ రీజనల్ మేనేజర్ సీతారామరాజు మరియు స్థానిక సేల్స్ ఎగ్జిక్యూటివ్ అఫిసెర్ ఏ. రాంగోపాల్ రెడ్డి %డ% డౌలప్మెంట్ మేనేజర్ సంజయ్ పాల్గొన్నారు. అనంతరం వారు రైతులతో మాట్లాడుతూ పురుగు మందులు పిచికారి చేయు సమయంలో తప్పనిసరిగా సేఫ్టీ కిట్టు డ్రెస్ ను ఉపయోగించి, తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పురుగు మందులు కొన్నయెడల రసీదు ను తీసుకోవాలని సూచించారు. తగిన జాగ్రత్తలు వహించి రైతులు తమ ఆరోగ్యాలను, వాతావరణాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు కంపనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎకో పార్కు అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న "డీఎఫ్ఓ"

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గం, రాజుపాలెం మండలం, దేవరంపాడు దేవస్థానం వద్ద జరుగుతున్న ఎకో పార్కు అభివృద్ధి పనులను బుధవారం పల్నాడు జిల్లా అటవీ శాఖ అధికారి (డీఎఫ్ఓ) రామచంద్ర రావు పరిశీలించారు. పార్కు నిర్మాణానికి కావలసిన స్థలం, ఇతర పనుల గురించి ఆయన వాకప్ చేశారు.

# మాట తప్పని ముఖ్యమంత్రి వైఎస్ అన్న యెనుముల



పిడుగురాళ్ల రూరల్,మేజర్‌న్యూస్: వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు 2011లో పులిచింతల ప్రాజెక్టు ముంపు గ్రామాల ప్రజలకు ఆర్ & ఆర్ సెంటర్లు ఏర్పాటు చేసి పట్టాలు ఇవ్వడం జరిగింది. ఉచితంగా రిజిస్ట్రేషన్లు చేయిస్తానని చెప్పారు. తర్వాత ప్రభుత్వాలు ఎవరూ పట్టించుకోలేదు. వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019 లో ముఖ్యమంత్రి అయిన తర్వాత రిజిస్ట్రేషన్లు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం 13-12-2023 జీఓ 586,587 ను పాస్ చేసి12 ఆర్ అండ్ ఆర్ సెంటర్లోని 5376 కుటుంబాలకు భార్య,భర్తలతో కలి పి ఉచితంగా రిజిస్ట్రేషన్ (స్టాంపు డ్యూటీ ప్రభుత్వం భరిం చే విధంగా)సౌకర్యం కల్పించారు. అనంతరం ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి ముంపు గ్రామాల ప్రజలు, వైసిపి నాయకులు పాలాభిషేకం చేశా రు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అతిరాస-మేర కార్పొరేషన్ డైరెక్టర్ యెనుముల వెంకటేశ్వర్లు, అయ్యప్ప నగర్ మాజీ సర్పంచ్ గొట్టిముక్కల శివారెడ్డి, అయ్యప్ప నగర్ సర్పంచి బండి తిరుపతిరెడ్డి, కొండమోడు ఆర్ & ఆర్ సెంటర్ ఇన్చార్జి తోట లక్ష్మయ్య, గొబ్బూరి నరసింహారా వు,అమ రావతి కాశయ్య,దేశెట్టి శ్రీని వాస రావు,తోట ఎల మం ద,ఉంగరాల కొండలు, ఆది మాలం రామాంజనేయులు, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# టిడిపి సానుభూతిపరుల ఓట్లు తొలగించడం దారుణం: కుర్రి శివారెడ్డి



వెల్దుర్తి, మేజర్‌న్యూస్: మాచర్ల నియోజకవర్గ ఓటర్ లిస్టులలో టిడిపి కార్యకర్తలు, సానుభూతిపరుల ఓట్లను సమాచారం ఇవ్వకుండానే తొలగించడం దారుణమని రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ఓటర్ జాబితా అంతా తప్పులతడకగా ఉన్నాయని, మునుపెన్నడూ లేని విధంగా అత్యంత దారుణంగా జాబితాను తయారు చేశారని కుర్రి శివారెడ్డి ఆరోపించారు. ఇటీవల ఎన్నికల సంఘం అధికారులు ప్రకటించిన 2024 మాచర్ల నియోజకవర్గ ఓటర్ల జాబితాలో చనిపోయిన వారి ఓట్లు,డబల్ ఎంట్రీలు,ఒకే ఇంటి నెంబర్ తో ఉండటం దీనికి నిదర్శనమన్నారు. ఇన్ని అభ్యంతరాలు ఉండగానే అసలు ముసాయిదా ఎలా ప్రకటించారో తెలియజేయా లని డిమాండ్ చేశారు. అత్యంత పారదర్శకంగా జరగవలసిన ఓటర్ల జాబితా పలు అనుమా నాలకు తావిస్తున్నాయని, వీటిపై ఆధారాలతో పదేపదే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితి మునుపెన్నడూ లేదని,ఓటర్ల జాబితాలో ఓట్లను తొలగించడం కోసం తప్పుడు దరఖాస్తులు అందజేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో చనిపోయిన వారి ఓట్లు,డబల్ ఎంట్రీ ఓట్లు దొంగ ఓట్లపై ఫిర్యాదు చేసినా తిరిగి మళ్లీ అవే ఓట్లను జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. పలు పోలింగ్ కేంద్రాలలో మృతుల ఓట్లు,శాశ్వ తంగా ఊరు నుంచి వదిలి వెళ్ళిపోయిన వారి ఓట్లు పెద్ద ఎత్తున వెలుగు చూస్తున్నాయన్నారు. నియోజకవర్గంలోని అన్ని బూత్ లలో చనిపోయిన వారి ఓట్లు సుమారుగా తొమ్మిది వేల పైనే ఉన్నాయన్నారు. గత 20 సంవత్సరాలుగా మాచర్ల నియోజకవర్గం నుండి శాశ్వతంగా వెళ్లిపోయిన వారి ఓట్లు ప్రస్తుతం 4700 ఉన్నాయని, పక్క నియోజకవర్గాల నుండి వైకాపా బలంగా ఉన్న పోలింగ్ కేంద్రాలలో 2500 ఓట్లు చేర్చినట్లు పేర్కొన్నారు. ఇవన్నీ డబల్ ఎంట్రీలుగా పరిగణించాలని, నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో జరిగిన అక్రమాలను అవతకవతలను సరిచేసి, తెలుగుదేశం పార్టీ లేవనెత్తిన అభ్యంతరాలను సరిచేసి జనవరి నెలలో విడుదలయ్యే ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేయాలని రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి కోరారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం: సాయి మార్కొండారెడ్డి



మాచర్ల, మేజర్‌న్యూస్: ఇటీవల తుఫాను వలన పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక చక్రధర్ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు విలేజ్ వ్యవసాయ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది కలిసి పంట నష్టాన్ని అంచనా వేసుకున్నారని, పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందజేయడం జరుగు తుందని తెలిపారు. అలాగే రైతులు ప్రభుత్వం అందించే విత్తనాలు ఎరువులను ఉపయోగిం చుకోవాలని, వర్షాభావ పరిస్థితులను తట్టుకునే పంటల పట్ల రైతులు ఆసక్తి చూపాలని, ఏవైనా సలహాలు సూచనల కోసం వ్యవసాయ శాఖ వారితో సంప్రదించాలని రైతులను సాయి మార్కొండారెడ్డి కోరారు.

# నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి మూల కర్త "ముక్త్యాల రాజా" వారు...!!



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి మూలకర్త ముక్త్యాల రాజా వారు... శ్రీ రాజావారి 50వ వర్ధంతి సందర్భంగా... సేకరించిన ప్రత్యేక కథనం ఇది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంకు మూలం ఏ మహానుభావుడో తెలుసుకోవాలని ఉందా? ఈ ఫోటోలోని పుణ్యమూర్తిని రోజు స్మరించుకోండి... వారి చిత్రపటానికి రోజూ నమస్కరించండి... కొంచెం కష్టపడి అయినా ఓపికగా వారి చరిత్ర చదవండి....ఎందుకంటే ఆయన మహానుభావుడు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ముఖ్యంగా నల్లగొండ, గుంటూరు, ఖమ్మం, కృష్ణా జిల్లాల లో మనం ఈ రోజు సుభిక్షంగా పాడి పంటల తో ఉన్నామంటే వారే కారణం. వంశ పరంపర్యంగా వచ్చిన రాజరికంతో తృప్తి చెందలేదు. ప్రజలకు పది కాలాలు ఉపయోగపడాలన్న సదుద్దేశంతో, తన సొంత ఖర్చులతో వూరు, వూరు తిరిగి రైతులను చైతన్యం చేసి కృష్ణా ఫార్మర్స్ సొసైటీ ని స్థాపించి నాగార్జున సాగర్ వద్ద( నంది కొండ వద్ద ) ఆనకట్ట కడితే బహుళార్ధసాధకంగా ఉపయోగపడి ఆ నీటితో పంటలు పండించుకుని కరువులు దూరం చేసుకుని ఆర్ధికంగా అభివృద్ధి అయి తెలుగునేల అన్నపూర్ణగా, భారత దేశ ధాన్యగారంగా మారుతుందని తలంచి, అనకట్టలు ఆధునిక దేవాలయాలని భావించి బ్రిటీష్ ప్రభుత్వానికి నివేదించి నాగార్జున సాగర్ నిర్మాణం పై పాలకుల దృష్టి పడేలా చేశారు. ఈలోగా దేశానికి స్వాతంత్ర్యం రావ డంతో, కేంద్ర ప్రభుత్వం వద్దకు రైతులను పెద్ద సంఖ్యలో తీసుకెళ్లి గాంధీజీ కి, నాటి ప్రధాని నెహ్రూ, పటేల్ దృష్టికి తీసుకెళ్లడంతో కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్ట్ పరిశీలనకై ఒక ఖోస్లా కమిటీని నియమించింది. ఆనాడు కీకరణ్యంగా ఉన్న ప్రాజెక్ట్ ప్రదేశానికి తన సొంత ఖర్చులతో విజయవాడ నుండి దారి నిర్మించి వారికి ఆప్రదేశాన్ని, అక్కడి కృష్ణమ్మ జల సిరిని చూపి ఆ కమిటీని ఒప్పించి ప్రధాని నెహ్రూ తో 1955లో నాగార్జునసాగర్ నిర్మాణా నికి పునాది రాయి వేయించారు. అంతేకాదు అది పూర్తి అయ్యే వరకు పర్యవేక్షించి దేశం లోని ఓ పెద్ద బహుళార్ధక ప్రాజెక్ట్ ను నిర్మింప జేసిన మహానుభావుడు. ఈ నాలుగు జిల్లాల ప్రజలు ఈరోజు అన్నం తింటున్నారంటే ఆమ హాను భావుని చలవేనని గుర్తుం చుకోవాలి. ఆ మహాను భావుడే గౌరవ శ్రీ శ్రీ రాజా వాసిరెడ్డి గోపాలక్రిష్ణ మహే శ్వర ప్రసాద్. జగ్గయ్యపేట వద్ద గల ముక్త్యాల సంస్థనా ధీశుడు. మనందరి దేవు డు...మనం తినే ప్రతి మెతుకులో వీరిని స్మరిం చుకో వాలి..., వీరి గాధ పిల్లలకు చెప్పండి... మిత్రులతో పంచు కోండి...1972 లో స్వర్గస్థులైన శ్రీ శ్రీ రాజవాసిరెడ్డి గోపా లక్రిష్ణ మహేశ్వర ప్రసాద్ కి ఇవే మన నివాళులు..... జోహార్ రాజా గారూ.. జోహార్.

## పర్యావరణ పరిరక్షణ పై... రైతులకు అవగాహన సదస్సు




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: హాంకాంగ్ దేశానికి చెందిన ప్రముఖ పురుగు మందు కంపెనీ విల్లో వుడ్ కెమికల్స్ వారు పర్యావరణాన్ని పరిరక్షణ కోసం, పురుగు మందులు వాడకంపై తీసుకోవాల్సిన జాగ్రత్తల పై కంపెనీ ప్రతినిదులు రైతులకు సూచించారు. ఈ సమావేశంలో రిజనల్ మేనేజర్ సీతరామరాజు , డెవలప్మెంట్ మేనేజర్ సుజయ్, సేల్స్ ఆఫీసర్ వెంక టరెడ్డి మాట్లాడుతూ....పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు తప్పని సరిగా సేఫ్య్ (సెప్పి (పిసి) డ్రెస్ ను వాడలని, అదేవిదంగా పురుగు మందులు కొన్న తర్వాత తప్పనిసరిగా రసీదు అడిగి తిసుకోవాలని తెలి యజేశారు. తగిన జాగ్రతలు వహించి రైతులు తమ ఆరోగ్యాలను, వాతవరణాన్ని కాపాడుకోవాలని కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: అనారోగ్యముతో బాధపడి స్వంత ఖర్చులతో వైద్యము చేయించుకున్న 16 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద రు.21,41,000/- ల చెక్కులను ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం పంపిణీ చేశారు.

## మాజీ కౌన్సిలర్ "ఎద్దులదొడ్డి" కి నివాళి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: అనారోగ్యంతో మృతి చెందిన మాజీ కౌన్సిలర్ ఎద్దులదొడ్డి వెంకటేశ్వర్లు అకాల మృతి, వారి కుటుంబానికి, ప్రజలకు తీరని లోటని జై భీమ్ రావు భారత్ పార్టీ(జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం వెంకటేశ్వర్లు భౌతిక కాయానికి నివాళులర్పించి ఆయన మాట్లాడారు. ప్రజల మన్ననలతో రెండు పర్యాయాలు 12 వార్డు కౌన్సిలర్ గా గెలిచి సేవలందిం చారన్నారు. అదేవిధంగా వాల్మీకుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేయటం తో పాటు కాలనీలో రామాలయ నిర్మాణానికి విశేషంగా కృషి చేశారని ఆయన కొనియాడారు. పార్టీ మండల అధ్యక్షుడు మాతంగి సుధాకర్ రావు, నాయకులు వర్ల వెంకటే శ్వర్లు, నందిగం గురవయ్య(బాబు), చిట్టిబాబు, కొరబం డి రాబర్ట్, మహంకాళి వెంకట్రావు, జడ కమల్ కుమా ర్, దాసరి వెంకటేశ్వర్లు, మాలపాటి దేవరాజ్, ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## శ్రీ కార్యసిద్ధి ఆంజనేయ స్వామి దేవాలయంలో లక్ష దీపోత్సవం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి పట్టణం, నాగన్న కుంటలో వేంచేసి ఉన్న శ్రీ కార్య సిద్ధి ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక మాసం...అమావాస్య సందర్భంగా లక్ష దీపోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీరామ, శ్రీ కార్య సిద్ధి ఆంజనేయస్వామి భజన బృందం లచే భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ పండితులు వేదాంత రమణాచార్యులు మాట్లాడుతూ... ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామి వారి దీపోత్సవ కార్యక్రమంలో 500 వందల మంది మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమం కు సహాయ, సహకారములు అందించిన రావిక్రింది మల్లికార్జున, జింక రామారావు, పోత్తూరి దుర్గారావు, కాసాని శ్రీనివాసరావు, 22వ వార్డు కౌన్సిలర్ శెట్టి ఆనంద్ కుమార్ లకు ధన్యవాదాలు తెలియజేశారు.

## జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్, బెంచ్ ప్రెస్ పోటీలలో "భాష"కు రజిత పథకం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్, బెంచ్ ప్రెస్ పోటీలు బెంగళూర్ లో జరిగాయి. పవర్ లిఫ్టింగ్ పోటీలలో పల్నాడు జిల్లా సత్తెనపల్లి వాసీ 66కేజీ ల విభాగం లో షేక్ కరీం భాషా 122.5 కేజీ బరువు యెత్తి రజత పతకం సాధించాడు. ఈ సందర్భంగా సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ రజత పథకం సాధించిన భాషను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులను ఉద్దేశించి "కన్నా" మాట్లాడుతూ...అంతర జాతీయ స్థాయి లో పథకాలను సాధించి పల్నాడు జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, జిల్లా సెక్రెటరీ, కోచ్ పసుపులేటి సురేష్, ప్రెసిడెంట్ జిమ్ము రాజు, షేక్ వలి, ఎస్ మణిరత్నం పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్యకర్తల నిరసన దీక్ష

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి తాలూకా సెంటర్ లో గురువారం ఎపి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన దీక్షా శిబిరాన్ని సిపిఐ పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యుడు, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్ ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, న్యాయవాది, నరిశేటి. వేణుగోపాల్ సందర్శించి సంఘీభావం తెలిపారు. అంగన్వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఈఎస్ ఐ, పి ఎఫ్, ఇన్సూరెన్స్, సౌకర్యాన్ని కల్పించి, ప్రభుత్వ పథకాలు కూడా అంగన్వాడీలకు అందించాలన్నారు. తల్లి –బిడ్డల సంక్షేమం కోసం అంగన్వాడీలు కంటికి రెప్పలా అనుక్షణం సేవలందిస్తున్నారు. మహత్తర సేవలందిస్తున్న అంగన్వాడీలను దినసరి కూలీలు ఎపి రాష్ట్ర ప్రభుత్వం అవమానకరంగా చూస్తూ కనీసం వేతనాలు ఇవ్వకుండా వెట్టిచాకిరి చేపిస్తున్నారన్నారు. అంగన్వాడీల శ్రమకు గుర్తింపునిచ్చి గౌరవ ప్రదమైన వేతనాలు ఇవ్వాలని న్యాయవాది నరిశేటి.వేణుగోపాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# భూ సమగ్ర సర్వేపై ధ్వజమెత్తిన ప్రజా సంఘాలు

పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: సమగ్రమైన భూ సర్వే పేరుతో ఆ సమగ్రమైన సర్వే చేయటం ఏమిటని ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం,సమగ్ర భూ సర్వే పేరుతో చేస్తున్న దాంట్లో ఎన్నో లోపాలు,ప్రభుత్వ అధికారులకు ఎన్ని అర్జీలు ఇచ్చిన మౌలికమైన మార్పు ఏమీ లేదు,పైపై సర్వేలతోటి కాలయాపన మినహా,రైతులకు ఒరిగేదేమీ లేదు, ప్రభుత్వం భూ సర్వే ఎందుకు చేస్తుందో వాళ్లు చెప్పే దానికి చేసే దానికి అసలు సంబంధం లేదు. కొందరికి రికార్డుల కంటే ఎక్కువ భూమి నమోదు కావటం, కొందరికి రికార్డులు ఉన్న మేరకు నమోదు కావటం, మరికొందరికి రికార్డులు ప్రకారం ఉన్న భూమి కంటే తక్కువ నమోదు కావటం జరుగుతుంది.దీనిని బ్యాలెన్స్ చేసుకుని టోటల్ మొత్తం మీద ఫలితాలు తీయాల్సి ఉండగా,భూమి గట్లు మధ్య పాతకాలపు నాటి పద్ధతిని నేడు అలంబిస్తున్నారు, గట్లు జరిగినా హెచ్చుతగ్గులు ఉన్నా వాటిని సరి చేయడం లేదు.జిల్లా కలెక్టర్లకు గ్రీవెన్స్ సెల్లు లో అర్జీలు ఇస్తే హడావుడి చేయటం, ఫోటోలు తీయటం, పైపై సర్వే చేసి ఆ ఫైల్ క్లోజ్ చేయటం ఒక విధంగా క్రింద స్థాయి అధికారులు పెట్టుకున్నారు.రైతులను మరో రూపంలో తాము చేసింది కరెక్టు అన్న అట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారు. గతంలో ప్రభుత్వ భూమి సర్వే కి పెట్టిన పద్ధతులను నేటి అధికారులు పాటించట్లేదు.మొక్కుబడి సర్వేతో రైతులకు వరిగేది ఏమీ లేదు.సర్వే అధికారులు సక్రమంగా సర్వే చేయలేదు.గ్రామ సభ నిర్వహించి సమస్యలు పరిష్కరించాల్సి ఉండగా అలాంటి ప్రయత్నాలు లేవు. సర్వే చేయడానికి వారు తెస్తున్న మిషన్ రాజుల కాలం నాటి మంత్ర దండంలాగా ఉన్నది మినహా ఫలితాలు సాధించట్లేదు.రైతులకు అర్థమయ్యేలాగా తెలియజేయడం లేదు. హెచ్చుతగ్గులకు కారణాలు సరి చేయలేదు.బాపట్ల జిల్లా కొరిసపాడు మండలం గుడిపాడు గ్రామంలో అంజిరెడ్డి అనే రైతుకి సుమారు ఒక ఎకరంన్నర భూమిని రీ సర్వే చేసి రికార్డులకెక్కించాల్సి ఉండగా సుమారు నాలుగు ఎకరాలు రికార్డులకు ఎక్కించారు. వినుకొండ, నరసరావుపేట, పిడుగురాళ్ల మండలలో ఇలాంటివి అనేకం జరిగాయి.రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది రైతులు బాధితులుగా మారారు.ఈ విధంగారైతులు భూ సర్వే ద్వారా చాలా నష్టపోతున్నారు.ప్రభుత్వం సక్రమంగా భూ సర్వే చేయలేకపోతే రద్దు చేయడం మంచిదని రైతులు భావిస్తున్నారు.వందేళ్ళ క్రితం బ్రిటిష్ వాళ్లు రీ సర్వే చేశారు.దానికి మించి రీ సర్వే చేసి రైతులకు మేలు చేయాల్సి ఉండగా ప్రస్తుతం చేస్తున్న సర్వే సమగ్రత లోపించింది.ప్రభుత్వ యంత్రాంగం మొక్కుబడిగా మాత్రమే సర్వే చేస్తున్నారు.రైతాంగం భూ హక్కుల చట్టం పేరుతో భూ సర్వేల పేరుతో జరుగుతున్న అక్రమాలపై ఉద్యమించాలని రైతులకు పిలుపునిచ్చారు.కే శ్రీనివాసరావు పిడియం రాష్ట్ర అధ్యక్షులు,అబ్రహం లింకన్ ఎంసీపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు,ఓర్స్ కృష్ణ ఎం సీపీఐ పల్నాడు జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సలహాదారులు సజ్జలను కలిసినమల్లెల రాజేష్ నాయుడు

చిలకలూరిపేట,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి ని చిలకలూరిపేట అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త మల్లెల రాజేష్ నాయుడు బుధవారం తాడేపల్లి లోని సజ్జల క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తన నియామకానికి కృషిచేసిన సజ్జల రామకృష్ణారెడ్డిని మల్లెల రాజేష్ నాయుడు శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించే దిశగా అందరిని కలుపుకొని ముందుకు సాగుతానని ఈ సందర్భంగా మల్లెల రాజేష్ నాయుడు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, గత సార్వత్రిక ఎన్నికలలో వచ్చిన



మెజారిటీకి రెట్టింపు స్థాయిలో ఈ సారి మెజార్టీ సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, నాదెండ్ల మండల జడ్పిటిసి సభ్యులు కాట్రగడ్డ మస్తాన్ రావు , నియోజకవర్గ బూత్ కన్వీనర్ విడుదల వేణు గోపీనాథ్, వైయస్సార్ కాంగ్రెస్ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల స్థాయి ఏకాపాత్రాభినయ పోటీలు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: ది ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు కళా స్రవంతి చిలకలూరిపేట వారి ఆధ్వర్యంలో, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా 1.1.2024 సోమవారం ఉదయం 10 గంటలకు ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో పౌరాణిక, సాం ఘీక, జానపద ఏకాపాత్రాభినయ పోటీలు, స్థానిక కే.బి రోడ్డులోని జంపని భాస్కర్ సినీ కల్యాణ మంటపంలో నిర్వహిస్తున్నట్టు రెడ్ క్రాస్ కార్యదర్శి మరియు కళా స్రవంతి వ్యవస్థాపక అద్యక్షులు జంపని భాస్కరావు తెలిపారు. పోటీలో పాల్గొన్న విజేతలకు ప్రధమ 5000/- , ద్వీతియ 4,000/-, తృతీయ 3,000/- , రూపాయల నగదు మేమేంటోలుబీ మరియు 3 కాంసోలేషన్ బహుమతులు, 3 ప్రోత్సహక బహుమతులకు నగదు మెమోంటోలు , మరో ఐదుగురికి ప్రత్యేక బహుమతులుగా మేమేంటోలు ఇవ్వనున్నట్టు వారు తెలిపారు. పోటీలో పాల్గొనే కళాకారులు రూ.250/- ప్రవేశ రుసుము చెల్లించాలన్నారు. పోటీలో పాల్గొన గోరు ఔత్సహిక కళాకారులు ఏ.వి శివయ్య (9493775555), జంపని భాస్కరావు (9848144780) ననంబర్లో సంప్రదించాలన్నారు.

# జనసేన టిడిపి ఫ్లెక్సీలను అడ్డుకుంటున్న పోలీసులు



కారంపూడి, మేజర్‌న్యూస్: పల్నాటి వీరుల ఉత్సవాల సందర్భంగా కారంపూడి పట్టణంలో ప్రజలకు స్వాగతం పలుకుతూ జనసేన పార్టీ మరియు తెలుగుదేశం పార్టీ వేయించిన టువంటి బ్యానర్లను స్థానిక కారంపుడి పోలీసులు అడ్డుకుంటున్నారు అని జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గ బుసా రామాంజనేయుల మాచర్ల నియోజకవర్గం మాచర్ల నియోజకవర్గ సమన్యాకర్త ఆరోపించారు ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పల్నాటి వీరులు ఉత్సవాలు ఒక అధికార పార్టీ మాత్రమే సంబంధించినవి కాదు అని స్థానిక పోలీసులు గుర్తించుకోవాలి అదే విధంగా మా కార్యకర్తలు ఏర్పాటు చేసుకున్న టువంటి బ్యానర్లను అడ్డుకోవడం, కట్టవద్దు అని హుకుం జారీ చేయటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు, ఈ ఉత్సవాలకు పోలీసులు ప్రజలకు రక్షణ కల్పిస్తూ వారి యొక్క విధులను నిర్వహించాలి అని అన్నారు.ఈ మీడియా సమావేశం లో జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గ సమన్వయకర్త రామంజనేయులు బుసా మరియు కారంపూడి మండల అధ్యక్షులు కేశనుపల్లి కృష్ణబాబు, తెలుగుదేశం పార్టీ నాయుకులు పాల్గొన్నారు .

## డయల్ యువర్ డిఎం కార్యక్రమానికి 6 ఫిర్యాదులు

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: స్థానిక ఆర్టీసీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన డయల్ యువర్ డిఎం కార్యక్రమానికి ఆరు ఫిర్యాదులు అందినట్లు డిపో మేనేజర్ ఆర్ పిచ్చయ్య తెలిపారు. బుధవారం డీఎం పిచ్చయ్య మాట్లాడుతూ సాయంత్రం ఏడు గంటల తర్వాత మార్కాపురానికి బస్ ను ఏర్పాటు చేయాలని, మాచర్ల నుండి హైదరాబాదుకు డీలక్స్ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు, బస్సులకు మధ్యలో డోర్లు ఉండటంవల్ల ఎక్కేందుకు సీనియర్ సిటిజన్ లకు ఇబ్బందికరంగా ఉందని పట్టణానికి చెందిన శ్రీదేవ్ కుమార్, రాజారావు, షేక్ నూరాబి కోరగా, సిరిగిరిపాడు నుండి ఎస్ రామాంజనేయులు, ఎం సురేష్ లు గొట్టిపాళ్ల నుండి గుంటూరు కు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని సిరిగిరిపాడు నుండి నరసరావుపేటకు బస్సు సమయాలను మార్చాలని వారు కోరారు. అలాగే రెంటచింతల, దుర్గి, వెల్దుర్తి మండలాలలో బస్ షెల్టర్లను ఏర్పాటు చేయాలని రెంటచింతలకు చెందిన ఎన్ శ్రీనివాసరావు కోరినట్టు డిఎం పిచ్చయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రయాణికులు వెల్లడించిన సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలో వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## కలెక్టర్ కు వినతిపత్రం అందించిన డా" పి సంపత్ కుమార్



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్ పల్నాడు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రాన్ని అందించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు డా " పి.సంపత్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ డా" కె ఆర్ రాజా ఆదేశాల మేరకు ఈరోజు పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ లోతోటి శివశంకర్ ను కలిసి పల్నాడు ప్రాంతంలో జరుగుతున్న వివిధ అవినీతి, అక్రమాలు, పలు అంశాలపై వినతి పత్రాన్ని అందించడం జరిగింది. కలెక్టర్ లోతోటి శివశంకర్ వెంటనే స్పందించి పల్నాడు ప్రాంతంలో అవినీతి, అక్రమాలు,జరగడానికి వీల్లేదని అలా చేస్తున్న వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని క్రింది స్థాయి అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పల్నాడు జిల్లా అధ్యక్షులు తాళ్లూరి సౌరిబాబు,ప్రధాన కార్యదర్శి షాలెం రాజు,జిల్లా పబ్లిక్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నడికుడి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు పత్రా బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## 2 వ రోజు అంగన్వాడి కార్యకర్తల నిరసన దీక్ష



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్ అంగన్వాడి కార్యకర్తలు చేపట్టిన నిరసన దీక్ష బుధవారానికి 2వ రోజుకు చేరుకుంది. పట్టణంలోని ఐ.సి.డి.ఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు ముఖ ఆధారిత హాజరును తొలగించాలని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు పెంచాలని, అలాగే ఇతర అలవెన్స్ లను కూడా తక్షణమే అమలు చేయాలన్నారు. ఇప్పటివరకు బకాయి బిల్లులను కూడా విడుదల చేయాలని కోరారు. పట్నంలోని తహసిల్దార్ కార్యాల యం వద్ద ఏర్పాటుచేసిన అంగనవాడి కార్యకర్తల దీక్ష శిబిరాన్ని స్థానిక జనసేన పార్టీ నాయకులు సందర్శించారు.

# కన్నమదాసు విగ్రహ ఆవిష్కరణ



## కారంపూడి ఎంపీపీకి అవమానం

### శిలాఫలకంలో ఎంపీపీ పేరు మర్చిపోయిన విగ్రహ కమిటీ సభ్యులు

**కారంపూడి,మేజర్ న్యూస్ :** స్థానిక బస్ స్టాండ్ సెంటర్‌లోని కన్నమదాసు మేడ వద్ద కన్నమదాసు సేవ సంఘం ఆధ్వర్యంలో కన్నమదాసు విగ్రహాన్ని ఏర్పాటు చేసి పల్నాటి ఉత్సవాల సందర్భంగా మూడవ రోజు అయినా మందపోరు రోజు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమన్ని ఎమ్మెల్యే చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలఫలకం పై ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణరెడ్డి, పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, జడ్పీటీసీ షఫీ, సర్పంచ్ రామావత్ ప్రమీలబాయి తేజానాయక్, వైస్ ఎంపిపి బొమ్మిన సావిత్రి అల్లయ్య పేర్లను శిలఫలకంలో కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు ఎంపిపిగా మేకల శారదశ్రీనివాసరెడ్డి పేరును విగ్రహ కమిటీ సభ్యులు పొందుపరచకుండా ఒక విధంగా అవమానించారాన్ని గ్రామంలో ప్రచారం జరుగుతుంది. ఉపఎంపిపి, జడ్పీటీసీ, సర్పంచ్ పేర్లు వేసిన కమిటీ సభ్యులకు ఎంపిపి పేరు కనపడలేదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటీవల కారంపూడిలో వైసీపీ నాయకుల మధ్య వర్గపోరు కూడా మొదలైంది అని గ్రామంలో ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలోనే కొందరు కావాలని శిలఫలకం పై ఎంపిపి పేరు వేయకుండా చేసారని ఎంపిపి వర్గీయులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఏది ఏమైనా కారంపూడి వైసీపీలో ఎమ్మెల్యే శాస్త్రచికిత్స చేయకపోతే రానున్న కాలంలో వర్గపోరుతో పార్టీ మనుగడ కోల్పోయే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అంతేకాకుండా ప్రతి ఏడాది పల్నాటి ఉత్సవాలలో ఎంతో ఉత్సాహన్ని చూపే వైసీపీ నాయకులు ఈసారి పల్నాటి ఉత్సవాలలో నిశబ్దన్ని ప్రదర్శిస్తున్నారు. వైసీపీ నాయకుల హడావిడి ఉత్సవాలలో కనబడుటలేదని ఒక వైపు చర్చించుకుంటుంటే మరో వైపు వైసీపీ నాయకులు మాత్రం మనకెందుకులే అన్నట్లుగా వ్యవహరిస్తూ ఉత్సవ కార్యక్రమలకు దూరంగా ఉంటున్నారన్న విషయం అక్షరసత్యంగా చెప్పవచ్చు.

# మనోహర్‌ను మర్యాద పూర్వక కలయిక



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ రాజకీయాల వ్యవహారాల అధ్యక్షులు నాదెళ్ళ మనోహర్‌ను జనసేన జిల్లా పార్టీ అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు గురువారం మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ముందుగా మనోహర్ రాయపూడి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుకుని నియోజకవర్గ సమస్యల గురించి వివరాల ప్రస్తావన రావడంతో సమస్యలను రాయపూడి వివరించారన్నారు. జనసేన, తెలుగుదేశం పార్టీ పొత్తులో భాగంగా అవనిగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీకి అభ్యర్థిత్వం కేటాయించాలని మనోహర్‌ను కోరగా, సదరు విషయం పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టిలో పెడతానని నాదెళ్ళ హామీ ఇచ్చినట్లు రాయపూడి చెప్పారు. 5 నెలల అనంతరం పార్టీ ఆఫీసుకు రాయపూడి రావడం ఎంతో సంతోషంగా ఉందని రాయపూడి అన్నారు.

# అంగన్‌వాడీ ఉద్యమాన్ని అణచివేతకు నియంత పాలన నిదర్శనం





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అంగన్‌వాడీ కార్యకర్తల ఉద్యమాన్ని అణచివేసేలా వైసిపి ప్రభుత్వం వ్యవహరించడం వైసిపి నిరంకుశ వైఖరికి నియంత పాలనకు ప్రత్యేక్ష నిదర్శనం అని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఐసిడిఎస్ కార్యాలయం వద్ద గురువారం అంగన్‌వాడీ కార్యకర్తలు 3వ రోజు చేపట్టిన సమ్మెకు టిడిపి జనసేన నాయకులు మద్దతు పలికారు. ప్రజాస్వామ్య బద్ధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యత మరచి నాలుగున్నర సంవత్సరాలుగా ప్రజల భావప్రకటన, స్వేచ్ఛ హరించి, కేసులతో వేదిస్తున్నారని, రాష్ట్రంలోని అంగన్‌వాడీ ఉద్యోగులు తమ న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారం కోసం గత 3 రోజులుగా ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం వారి డిమాండ్స్ పరిశీలించకుండా వారి ఉద్యమాలను అణచివేసే దోరణిలో ఆలోచించడం దారుణం అన్నారు. జగన్ ప్రభుత్వం నిరంకుశమైన వ్యవహార దోరణితో కూడిన నియంత పాలన కోనసాగుతుందని గత ప్రభుత్వ హాయాంలో అంగన్‌వాడీ ఉద్యోగులకు 10500 రూపాయలు గౌరవ వేతనం ఇచ్చేవారని, తరువాత వచ్చిన వైసిపి ప్రభుత్వం 1000 రూ॥ మాత్రమే పెంచి చేతులు దులుపుకుంది అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో అంగన్‌వాడీ ఉద్యోగులకు ఎన్నో వాగ్ధానాలు ఇచ్చారని, వాటిని ఎందుకు అమలు పరచలేదన్నారు. నేడు ఆందోళన విరమించి విధులలో చేరకపోతే విధుల నుండి తొలగిస్తామని బెదిరించడం, వాలంటీర్లను అంగన్‌వాడీ కేంద్రాలు తెరమని చెప్పడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. అంగన్‌వాడీలు అక్రమమైన కోరికలు కోరడం లేదని, సుప్రీం కోర్టు కూడా అనుకూలమైన తీర్పు ఇచ్చిందని మండలి గుర్తు చేశారు. ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు తీర్చాల్సిన భాద్యత ప్రభుత్వంపై ఉందని, అది విస్మరించి అణచివేత దోరణిని అవలంభిస్తున్నారని అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్త అనుమాయమ్మ ను ట్రాక్టర్‌తో తొక్కించి చంపిన పాపం జగన్‌మోహన్‌రెడ్డిదే అని, వేదింపులు తట్టుకోలేక అంగన్‌వాడీ కార్యకర్తలు ఆత్మహత్యాయత్నం చేయడం వంటి ఘటనలు జగన్ నిరంకుస పాలనకు ప్రత్యేక్ష సాక్ష్యం అన్నారు. తెలంగాణా కంటే ఎక్కువ జీతం ఇస్తానని చెప్పిన జగన్ అధికారంలోనికి వచ్చిన వెంటనే వారిని పోలీసుల లాఠీలతో కొట్టించారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నందుకు, జీతాలు పెంచమని అంగన్‌వాడీ ఉద్యోగులు కోరడం జగన్‌మోహన్‌రెడ్డికి తప్పుగా కనిపిస్తుందా అన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తూ క్షేత్ర స్థాయిలో సంక్షేమ పథకాల అమలులో కీలకపాత్ర పోషిస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు అంటే జగన్ కు ఎందుకు ఇంత చులకన అని ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోని వచ్చిన తరువాత అంగన్‌వాడీ ఉద్యోగులు ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు సైతం దూరమైయ్యారని, ఆదాయ పరిమితి నిబంధనలతో సంక్షేమ పథకాల్లో కోత పెట్టారన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు చెల్లించాలని, పెంక్షన్, పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ, గ్రాడ్యూవిటి వంటివి అమలు చేయాలని 4 సం.లుగా కోరుతున్న ప్రభుత్వం పెడచెవిన పెడుతూనే ఉందన్నారు. నా ఎస్.సిలు, నా బి.సిలు, నా మహిళలు అనే జగన్‌మోహన్‌రెడ్డి నేడు వీరి ఎస్, బిసి, మహిళలు అన్న సంగతి తెలియదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంట నే స్పందించి అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యువిటి రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షల వేతనంతో సగం ఫించన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు అన్నీ సంక్షేమ పథకాలను అమలు పరచాలని వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని, ఇప్పటికైనా సమస్య పరిష్కారం కాకపోతే రాబోయే టిడిపి, జనసేన ప్రభుత్వంలో పరిష్కరిస్తామని బుద్ధప్రసాద్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, అంగన్‌వాడీ కార్యకర్తలతో పాటు పలువురు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సీఎస్ఐ చర్చిలో సెమీ క్రిస్మస్

### పేదలకు ఐవీఎం సురేష్ సహాయం

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** నిరుపేద కుటుంబాల్లో క్రిస్మస్ వెలుగులు నింపాలని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ – పురిటిగడ్డ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ అన్నారు. గురువారం సాయంత్రం చల్లపల్లి మండలం పురిటిగడ్డలోని సీఎస్ఐ చర్చిలో నిరుపేద మహిళలు, వృద్ధులు 54 మందికి ఐవీఎం స్వచ్ఛంద సేవా సంస్థ పురిటిగడ్డ ఆధ్వర్యంలో డాక్టర్ వేములపల్లి సురేష్ ఆర్థిక సహాయం రూ.30 వేలు వ్యయంతో నూతన వస్త్రాలు బహుకరించారు. కార్యక్రమంలో చర్చి ఫాదర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## క్రీడాకారిణి దాసరి మాన్యకు అభినందనలు



**గన్నవరం, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలలో సత్తా చాటి పసిడి పతకాన్ని కైవసం చేసుకున్న గన్నవరం క్రీడాకారిణి దాసరి మాన్య ను గన్నవరం యం.పి.పి అనగాని రవి అభినందించారు. ఈనెల 8 నుండి10వ తేదీ వరకు విజయనగరం లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 14 ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో కృష్ణా జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన గన్నవరం స్రవంతి హై స్కూల్ 8వ తరగతి విద్యార్థిని దాసరి మాన్య శాబర్ వ్యక్తి గత విభాగం నుండి పాల్గొని ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించింది. గురువారం గన్నవరం మండల అధ్యక్షులు అనగాని రవి క్రీడలో సత్తా చాటి గన్నవరం ప్రాంతానికి వన్నె తెచ్చిన మాన్యను, ఆమెకు ఉత్తమ శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన శిక్షకులు ధనియాల నాగరాజు, నురవి తో పాటు మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొంది పరంధామయ్య, మండలపరిషత్ అధికారి సత్య కుమార్, గోపవరపుగూడెం సర్పంచ్ నల్లూరి వెంకటేశ్వరరావు అభినందించారు.

## ఈవీఎంలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఓటు హక్కు సక్రమంగా వినియోగించుకునేందుకు ప్రతి ఒక్కరూ ఈవీఎం ల మీద సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజితా సింగ్ సూచించారు. గురువారం ఆమె స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ ద్వారా ఓటు హక్కు ఏ విధంగా వినియోగించుకోవచ్చో అనే అంశంపై యువతి యువకులకు అవగాహన కోసం జేసీ చాంబర్ ఎదుట ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్ర ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ మాట్లాడుతూ 18 ఏళ్ళ వయస్సు నిండిన వారితో పాటు 17 ఏళ్ల వయస్సు కలిగిన వారు కూడా ప్రోగ్రెసివ్ ఓటరుల్లుగా నమోదు కావచ్చునన్నారు. జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబర్ ఒకటవ తేదీ ప్రాతిపదికగా 18 ఏళ్ళు నిండగానే వారు ఓటరుగా నమోదు కాబడతరాన్నరు. ఓటు హక్కు పొందడం, వినియోగించుకోవడం పై అవగహన పెంచుకోవడంతో పాటు మిగిలిన వారిలో కూడా అవగహన, చైతన్యం కల్పించాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా ఓటు వేసే విధానాన్ని స్వయంగా డెమో ద్వారా పలువురు విద్యార్థులకు వివరించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంలో బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వి.వి ప్యాట్ లు ఉంటాయన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరు, ఓటు వేసే విధానం తెలుసుకుని ఈవీఎంలపై నమ్మకాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో డిఆర్ఓ పెద్ది రోజా, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి సురేష్, డిప్యూటీ తాహిసిల్దార్ శ్యాంనాథ్ తదితరులు పాల్గొన్నారు.